RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 05 పేజీలు: 08 గురువారం 19 జూన్ 2025

# పాపానికి పునాది వేసింది కేసీఆర్

## కేసీఆర్, జగన్ ఒప్పందం వల్లే ఏపీలో ప్రాజెక్టులు



ప్రజా గొంతుక డెస్క్ కేసీఆర్, జగన్ ఒప్పందం వల్లే ఏపీలో ప్రాజెక్టులుకడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బేసిన్‌లు లేవు భేషజాలు లేవు అన్న కేసీఆర్ మాటలను గుర్తు చేశారు.తాజాగా ప్రాజెక్టుల అంశంపై ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో సీఎం మాట్లాడారు. గోదావరి జలాలు పెన్నాకు తీసుకెళ్తా అని చెప్పి.. ఏపీని ప్రోత్సహిస్తాం అని చెప్పింది కేసీఆర్ అని తెలిపారు. ఇప్పుడు ఏపీ ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తుంటే.. బీఆర్ఎస్ వాళ్లు రివర్స్‌లో తమపై నిందలు వేస్తున్నారన్నారు. ఏపీ సీఎం 300 టీఎంసీల ప్రణాళికా సిద్ధం చేసుకుంటున్నారని వెల్లడించారు. 400 టీఎంసీలు తీసుకుపో అని కేసీఆర్ ప్లాన్ చేశారన్నారు. చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడిన వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేశామని.. తాము రాసిన లేఖకు కేంద్రం నుంచి రిప్లై కూడా వచ్చిందని స్పష్టం చేశారు. తాము ఎక్కడా బాధ్యత నుంచి తప్పుకోలేదన్నారు%ా% పాపానికి పునాది వేసింది కేసీఆర్ అని మండిపడ్డారు. శిక్ష వేయాల్సింది హరీష్, కేసీఆర్‌కి.. ఉరి తీయాల్సి వస్తే ఇద్దరికి వేయాలని సంచలన వ్యాఖ్యలు చేశారు.




## 15 రోజుల్లోనే ఓటర్ కార్డు జారీ

ప్రజా గొంతుక డెస్క్ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకున్న 15 రోజుల్లోనే ఓటర్లకు గుర్తింపు కార్డులను అందజేసేలా ఎన్నికల సంఘం నూతన ప్రక్రియను ప్రవేశపెట్టింది



## హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్

ప్రజా గొంతుక డెస్క్ డిజిటల్ సేఫ్టీ కోసం గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు గూగుల్ తెలిపింది. ఆసియా పసిఫిక్ లో తొలి సెంటర్ ను హైదరాబాద్ లో ఏర్పాటు చేయగా..సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సెంటర్ ప్రారంభోత్సవం జరిగింది.



## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

ప్రజా గొంతుక డెస్క్ ఏపీలో అభివృద్ధి, సంక్షేమం పక్కకుపోయి.. రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుంది. అందుకు నిదర్శనం నాగమల్లేశ్వరావు ఘటనే అన్నారు. పోలింగ్ రోజునుంచి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేశారు.

## నాలుగు ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ



ప్రజా గొంతుక డెస్క్ 4 ఎకరాలకు వరకు భూమి కలిగిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## అమిత్ షాతో నారా లోకేష్ భేటీ

ప్రజా గొంతుక డెస్క్ ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా గడపుతున్నారు ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్.. ఇక, ఈ పర్యటనలో భాగంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు..యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అమిత్ షాకు అందజేశారు. సుదీర్ఘ పాదయాత్రతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్ ను అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు



## స్థానిక సంస్థల ఎన్నికలు అడ్డుకుంటాం



ప్రజా గొంతుక డెస్క్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాకే పంచాయితీ ఎన్నికలకు వెళ్లాలని, లేని పక్షంలో ఎన్నికలను అడ్డుకుంటామని కాంగ్రెస్ సర్కారుకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అల్టిమేటం జారీ చేశారు. ప్రతీ వార్డులో తాము వందల నామినేషన్లు వేస్తామని, బీసీ రిజర్వేషన్లకు సీఎం రేవంత్ రెడ్డి అనుమతి తీసుకొని వస్తేనే నామినేషన్ వేయనిస్తామని తెలిపారు.

## కేసీఆర్, జగన్ నాపై కుట్ర



ప్రజా గొంతుక డెస్క్ ఫోన్ ట్యాపింగ్ గత ప్రభుత్వం చేసింది. తెలంగాణలో కేసీఆర్, ఏపీలో జగన్ ఈ ఫోన్ ట్యాపింగ్ లకు పాల్పడ్డారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు.నా ఫోన్, నా భర్త ఫోన్, నా దగ్గరి వాళ్ళ ఫోన్లు లు ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ అయ్యింది అనేది ముమ్మాటికి పచ్చి నిజం. ఆనాడు కేసీఆర్, జగన్ మధ్య మంచి అవినాభావ సంబంధం ఉండేది. ఒకరికి ఒకరు అన్నట్లుగా ఉండేవాళ్లు, వీళ్ల సంబంధం ముందు రక్త సంబంధం చిన్నబోయిందని పీసీసీ అధ్యక్షురాలు ఆరోపించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 19 జూన్ 2025

# సద్దలోని పల్లి గ్రామంలో ఆశ కార్యకర్త జయమ్మ..

ఆరోగ్య చిట్కాలపై అవగాహన,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 18 ( ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో ఆశ కార్యకర్త జయమ్మ ఇల్లు ఇల్లు తిరిగి ఆరోగ్య చిట్కాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. అలాగే ఈ వానాకాల సీజన్లోజలుబు,దగ్గు,జ్వరాలు,మరియు ఇతరత్రా వాటిపై మీరు జాగ్రత్త ఉండాలి అన్నారు. ఎప్పుడైతే మీకు ఆరోగ్య స్థితి నిరాశంగా అనిపిస్తుందో మీకు అప్పుడు తొందరగా మాత్రాలు వాడండి అని అన్నారు. ప్రతి ఇంట్లో చిన్న పిల్లల ఉన్నట్లు అయితే ప్రతివారు జాగ్రత్తలు ప్రతి తల్లి ఉండాలి, అంటూ..తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గాయాలకు సంబంధించిన మాత్రలు మరియు ఓ ఆర్ ఎస్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన...

-ధరూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు..
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 18( ప్రజా గొంతుక ):




గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం మర్లబీడ్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి రోశన్న తమ్ముడు లక్ష్మణ మృతి చెందిన విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి, మండల సీనియర్ నాయకుడు పటేల్ శ్రీనివాసులు మృతదేహాన్నికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గాళ్ల సురేష్,ఆనంద్ గౌడ్,ఏసన్న,ప్రభా కర్,ర్యాలంపాడ్ కర్ణ,రామన్నయ్య తదితరులు ఉన్నారు.

# పార్థివ దేహాలకు పూలమాల వేసి,నివాళులర్పించిన...

-గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 18 (ప్రజా గొంతుక ):



గద్వాల నియోజకవర్గం గట్టు మండలం ఇందువాసి గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సంఘం మాజీ మండల అధ్యక్షుడు ఇందువాసి లక్ష్మయ్య శెట్టి మరియు గట్టు మండల కేంద్రానికి చెందిన బల్ల నరసింహులు అనారోగ్యాలతో మృతి చెందారు.. వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహాలకి వెళ్లి, వారి యొక్క భౌతిక కాయాలకు పూలమాల వేసి,నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట,నూర్ పాషా,ఎస్.రాము నాయుడు,కంగారు తిమ్మప్ప,రోల్లి కృష్ణ,పిల్లి తిమ్మప్ప,జమ్మన్న,నాగరాజు,గంగన్న,జక్కాల్ ముని,జక్కి ఆంజనేయులు,మీదింటి కృష్ణ,వీరేష్,లోకేష్, ఆర్ డి .రాజు,నల్లగట్టు రాముడు తదితరులు ఉన్నారు.

# అక్రమంగా అరెస్టు చేసిన పౌరాకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ ...

-ప్రధాన కార్యదర్శి నారాయణరావు , ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎండి. సుభాన్ లను వెంటనే విడుదల చేయాలి.
-తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కోకన్వీనర్ శంకర ప్రభాకర్. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 18 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడ గ్రామానికి వెళుతున్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి నారాయణరావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎండి.సుభాన్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కా బాలయ్య, వెంకటేష్ లను బుధవారం ఉదయం 11 గంటల సమయంలో ఎర్రవల్లి చౌరస్తాలో అక్రమంగా అరెస్టు చేసి ఇటిక్యాల పోలీస్ స్టేషన్ కు తరలించాలని అతని వెంటనే విడుదల చేయాలని ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో.. కన్వీనర్ శంకర ప్రభాకర్ అన్నారు. పెద్ద ధన్వాడలో ఇత్తనాల కంపెనీ రైతులపై పెట్టిన అక్రమ కేసుల విషయంలో పెద్ద ధన్వాడ వెళుతున్న పౌర హక్కుల నాయకులు అక్రమంగా అరెస్టును ప్రజా సంఘాలు, విద్యార్థి, కార్మిక కర్షక, మేధావులు ఖండించాలని ఆయన అన్నారు.

# విద్యార్థులకు బస్సు సౌకర్యాన్ని కల్పించండి

ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ... ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ఖమ్మం టూ బోనకల్ వయా పొద్దుటూరు గోవిందపురం (ఎల్) రావినూతల బస్ సౌకర్యని ఏర్పాటు చేయాలిఖమ్మం టు విజయవాడ వయా బోనకల్ జగ్గయ్యపేట ఎక్స్ప్రెస్ బస్సు ముష్టికుంట్ల స్టాప్ ఏర్పాటు చేయాలిఎస్ యఫ్ ఐ డి వై యఫ్ ఐ ఆధ్వర్యంలో బస్ డిపో సూపరిడెంట్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది బోనకల్ మండలం కళాశాలలో చదువుతున్నటువంటి పొద్దుటూరు గోవిందపురం(ఎల్ ) రావినూతల విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారు అని విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని అలాగే విజయవాడ వెళ్లే ప్రయాణికులకు రద్దీ పెరిగింది అని ఖమ్మం టూ విజయవాడ వెళ్లే ఎక్స్ప్రెస్ బస్సు ముష్టికుంట్ల స్టాప్ ఏర్పాటు చేయాలని అని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బస్ డిపో సూపరిడెంట్ బత్తినేని రాములు కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం బోనకల్ మండల కమిటీ సభ్యుడు గూగులోతు నరేష్ ఎస్ యఫ్ ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పొనుకుల సుధాకర్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు హరీష్ ఎస్ఎఫ్ఐ బోనకల్ మండల నాయకులు మద్రి.సాయికుమార్ వల్లంకొండ సుశాంత్ డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కూరపాటి శ్రీను డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు రాయపాటి నాగరాజు కృష్ణ గుగులోతు.మల్లిక తదితరులు పాల్గొన్నారు

# అగమ్య గోచరంగా చిరు వ్యాపారుల బతుకులు.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగుపుల్లారావు



చిరు వ్యాపారుల ఆకలి తీర్చేది ఎవరు? మధిరలో షాపు తీసుకోవాలంటే అద్దెలు చూస్తే ఆకాశానికి అంటుతున్నాయి రోడ్ల వెంబడి బడ్డీ కోట్లు వేసి వ్యాపారం చేసుకుంటే ప్రభుత్వ ఒత్తిడి ఎక్కువైంది మా బాధలు తీర్చేది ఎవరు? మా బతుకులు చిందరవందర మేనా?మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేడా?(రెక్కాడితేగాని డొక్కాడని బతుకులు)ఇప్పటికైనా వీధి వ్యాపారులు ను ఆదుకోకపోతే మాకు ఆత్మహత్యలు శరణ్యం అంటున్న వీధి వ్యాపారులు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మా చిరు వ్యాపారులకు ఏదో ఒక న్యాయం చేయాలని కోరుతున్న చిరు వ్యాపారులు కరోనా సమయంలో వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిని కోలుకుంటున్న సమయంలో మెయిన్ రోడ్డుపై బడ్డీ కొట్లు తీసివేయడంతో బడ్డీ కొట్ల యజమానుల నెత్తిపై పిడుగు పడ్డట్లయ్యింది.నాడు బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా చిరు వ్యాపారుల బడ్డీ కొట్లు తొలగించి వాటిని పెట్టుకోవటానికి మున్సిపల్ కార్యాలయం స్థలంలో మార్కింగ్ చేసి సుమారు 60 ప్లాట్లుగా విభజించి బడ్డీ కొట్లకు అనుమతించారు. మెయిన్ రోడ్డు నానుకొని స్థలంలో ఉన్నా కూడా సరియైన విధానం లేక అస్తవ్యస్తమైన చిన్న బాటలతో ఉండటంతో కస్టమర్లను ఆకర్షించలేక చాలామంది బడ్డి కొట్టు యజమానులు చేతులెత్తేసి తమ బడ్డీ కొట్లనుమూసివేశారు.అంతేకాక ఈ ప్రాంతాలు చెట్టు చేమ పెరిగి విషపురుగులకు ఆవాసంగా ఉండటంతో కొంతమంది అటుగా రావడానికి భయపడుతున్నారు. కొంతమంది మాత్రమే బడ్డీ కోట్లు తీసి అరకొర వ్యాపారంతోకాలంవెళ్లబుచ్చుతున్నారు.మధిర మెయిన్ రోడ్ లో మూడు పూవులు ఆరు కాయలుగా ఉన్న చిరు వ్యాపారాల జీవితాలుబడ్డీల తొలగింపుతో తలకిందులై దెబ్బ తినడంతో కొంతమంది మధిర వదిలిపెట్టి వేరే ప్రాంతాలకు వలస పోయి వ్యాపారం చేసుకుంటున్నారు. కొంతమంది వ్యాపారులు బడ్డీ కోట్లు మూసివేసి మరల మెయిన్ రోడ్ లో చిన్న తోపుడు బండ్ల తో వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్నారు.(ఈ కొట్లపై వృద్ధుల జీవనోపాధి అగమ్యగోచరంగా మారింది)ఎన్నికల తర్వాత మధిర కు మహర్దశ వస్తుందన్న సంతోషంతో చిరు వ్యాపారులు ఉన్నారు మల్లు బట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం కావడంతో చిరు వ్యాపారంలో ఆశలు నెలకొన్నాయి. చిరు వ్యాపారుల కోసం వ్యాపారం సాగే విధంగా బడ్డీ కొట్ల కోసం స్థలాలు కేటాయించి వారి వ్యాపారాలు యదేచ్చగా మరియు వారి జీవన విధానానికి అనుకూలంగా ఉండేటట్లు ఏర్పాటు చేస్తే చిరు వ్యాపారుల జీవితాల్లో వెలుగులు నింపినట్లు అవుతుంది.లేకపోతే చాలామంది చిరు వ్యాపారులు వారి వ్యాపారం కోసం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి సరిగా వ్యాపారం లేకపోతే వారి జీవితాల్లో చీకట్లు నెలకొనే ప్రమాదం ఉంది అంతేకాక కొంతమంది చిరు వ్యాపారులు వేరే ప్రాంతాలకు వలస వెళ్లే అవకాశం ఉంది ఇప్పటికైనా వీరి జీవితాల్లో వెలుగులు నింపటానికి తగు ప్రణాళికలు సిద్ధం చేస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సూపర్ చెక్ కార్యక్రమంలోఎంపీడీవోరమాదేవి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సూపర్ చెక్ కార్యక్రమంలో భాగంగా బోనకల్ ఎంపీడీవో రమాదేవి లబ్ధిదారుల వివరాలు అడిగి తెలుసుకుని లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కందుల పాపారావు గ్రామపంచాయతీ సెక్రటరీ మల్లవరపు శ్రీనివాసరావు యువజన కాంగ్రెస్ నాయకుడు బుంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హయాంలోనే నిరుపేదలకు న్యాయం.ఇందిరమ్మ ఇండ్లుకు ముగ్గు వేసి భూమి పూజ

డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే టీ.డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఇందిరమ్మ ఇండ్లు కులకచర్ల అంగడి బజారులో 13 వ వార్డ్ లో మంగళి లావణ్య నూతన ఇంటి నిర్మాణం ఇందిరమ్మ ఇండ్లుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోలసని భీంరెడ్డి,జిల్లా నాయకులు ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణ రెడ్డి ముగ్గు వేసి ప్రారంభించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదోడి సొంత ఇంటికల నెరవేరాలి అంటే అది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కడుమూరి బాల్ రెడ్డి,డైరెక్టర్ తమ్మలి రాంచెంద్రయ్య,మాజీ ఎంపిటిసి చెల్లిమిళ్ల ఆనందం,రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్, బిసి సెల్ టౌన్ అధ్యక్షులు అయ్యలగారి కృష్ణయ్య, ఎదుల సత్యయ్య,మంగళి వెంకటయ్య,గుడిసె కిష్టయ్య, సత్యనారాయణ,రాములు, అంజిలయ్య,చాకలి హన్మంత్, వెంకటయ్య,మంగళి బసయ్య,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా అరెస్టుచేసిన పౌరహక్కులసంఘం నాయకులనువెంటనేవిడుదల చేయాలి.

తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కోకన్వీనర్ శంకర ప్రభాకర్.
ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.





జోగులాంబగద్వాలజిల్లారాజోలిమండలపరిధిలోనిపెద్దధన్వాడగ్రామానికివెళుతున్నపౌరహక్కులసంఘంరాష్ట్రఅధ్యక్షుడు గడ్డం లక్ష్మన్, ప్రధానకార్యదర్శినారాయణరావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎండి సుభాన్,ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కా బాలయ్య,వెంకటేష్,లను బుధవారం ఉదయం 11 గంటల సమయంలో ఎర్రవల్లిచౌరస్తాలోఅక్రమంగాఅరెస్టుచేసిఇటిక్యాల పోలీస్ స్టేషన్ కు తరలించినపౌరహక్కుల నాయకులనువెంటనే విడుదలచేయాలనిప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకరప్రభాకర్,డిమాండ్ చేశారుపెద్దధన్వాడలోఇథనాల్ కంపెనీ రైతులపై పెట్టిన అక్రమకేసులవిషయంలోపెద్దధన్వాడ,వెళుతున్నపౌరహక్కులనాయకులఅక్రమంగాఅరెస్టునుప్రజాసంఘాలు,విద్యార్థి,కార్మిక,కర్షక,మేధావులు ఖండించాలని ఆయన అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బీజేపీ రచ్చబండ..భారతీయ జనతా
# పార్టీ ఆదేశాల మేరకు,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 18 (ప్రజా గొంతుక ):




మోడీ ప్రభుత్వం సంకల్ప సహకారం కార్యక్రమంలో భాగంగా గట్టు మండలం చాగదోనా గ్రామంలో కేంద్రంలో పార్టీ భాగంగా ఓ బి సి మండల అధ్యక్షుడు మొద్దు సంజీవ నాయుడు బిజెపి మండల అధ్యక్షుడు , జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి సురేష్ ల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగిందిమోడీ ప్రభుత్వం సంకల్పంతో సహకారం కార్యక్రమంలోముఖ్య అతిథులుగా విచ్చేసిన జోగులంబ గద్వాల జిల్లా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూమరియు గట్టు మండల బిజెపి అధ్యక్షులు గూడూరు నాగరాజు గారు హాజరయ్యారుమోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పరిధిలో అనేక చారిత్రాక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది అందులో భాగంగానే ఆర్టికల్ 370 రద్దు అలాగే భవ్యమైన రామమందిరం నిర్మించడం, జరిగింది త్రిబుల్ తలక్ రద్దు, జాతీయ రహదారులు, మేకిన్ ఇండియా, మెడిన్ ఇండియా, ప్రధానమంత్రి అవజ్యోజన, స్థానికసంస్థలకు నేరుగా భారీగా నిధులు, స్వచ్ఛభారత్,రక్షణరగం పటిష్టం, ఎస్సీ వర్గీకరణ ఉచితరేషన్ ఆయుష్మాన్ భారత్ పాకిస్తాన్ యుద్ధం ఆపరేషన్ సింధూర్, విశ్వకర్మ యోజన ,స్వదేశీ వస్తువులు వాడకం ,నుండి యూపీఐ సేవలు , అవినీతి లేని ప్రభుత్వం, ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్నాం దేశ భద్రత డిజిటల్ ఇండియా ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పథకాలు ప్రజలకు అందుతు న్నాయిఈ కార్యక్రమంలో మండల బీజేవైఎం అధ్యక్షులు వీర శేఖర్ గౌడ్ ఓబీసీ ప్రధాన కార్యదర్శిలు మాచర్ల వెంకటేష్ గొర్లఖాన్దొడ్డి సోమన్న మండల ఉపాధ్యక్షులు చిన్నోనిపల్లి నరసింహులు గౌడ్ మండల కోశాధికారి మిట్టదొడ్డి నాగరాజు శెట్టి తదితరులు పాలుగోన్నారు.

# (కె. ఎస్. జి) ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద
# విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు







కె. ఎస్. జి( కోన సత్యనారాయణ గుప్తా ) ఫౌండేషన్ అధ్యక్షులు కోనా నరసింహారావు (సామాజిక సేవకులు) కార్యదర్శి కోనా లక్ష్మీ సావిత్రి వారి సమక్షంలో మధిర మండలం ఎం పీ పీ ఎస్ మడుపల్లి హరిజనవాడ పాఠశాలలో గల విద్యార్థిని విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు కాపీ రైటింగ్ పెన్నులు పలకలు పెన్సిల్లు తదితర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాత కోనా నరసింహారావు మాట్లాడుతూ మడుపల్లి హరిజనవాడ పాఠశాలలో విద్యకు కావలసిన టెలివిజన్ ఆడియో స్పీకర్ మంచి పెయింట్స్ వేసిన బ్లాక్ బోర్డ్స్ కూర్చోవడానికి కావలసిన డిస్క్ బెంచీలు లైబ్రరీ కలర్ఫుల్ చార్ట్స్ పచ్చని చెట్లతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణము చుట్టు ప్రహరీ,గేటును చూసి కార్పోరేట్ పాఠశాల కంటే బాగుందని ఆ విధంగా కృషిచేసిన ప్రధానోపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు లింగంపల్లి అప్పారావు మాట్లాడుతూ కె. ఎస్. జి ఫౌండేషన్ వారి సమాజ సేవ చాలా ఆదర్శమని కోనా వారి రక్తములోనే సమాజ సేవ కలిగి ఉందని కొనియాడారు మా పాఠశాల పిల్లలకు కావలసిన వాటిని అందించిన వారికి ధన్యవాదములు తెలుపుతూ దుస్సాలువాతో దాతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కనకపుడి నరేంద్ర కుమారి పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కె.వి.కృష్ణారెడ్డి మెకానిక్ చిరంజీవి స్వచ్ఛంద విద్యా వాలంటీర్ వెలగం అశోక్ కుమార్ మరియు అంగన్వాడీ సిబ్బంది ఆదూరి విజయ పాఠశాల ఎండీఎం సిబ్బంది కనకపుడి నాగశేషు మేకల ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలకు మండల
# స్థాయి విద్యార్థుల ఎంపిక.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,18:



మెదక్ జిల్లా. శివంపేట మండలం క్రీడా పాఠశాలకు 4వ తరగతి చదువుతున్న మండలంలోని విద్యార్థులకు దేహదారుడాయ్య పరీక్షలు నిర్వహించి 20 మంది విద్యార్థులను ఎంపిక ఎంపిక చేశారు. ఈనెల జూన్ 23 నుండి 26వ తేదీ వరకు జిల్లా స్థాయిలు నిర్వహించే పోటీలకు పంపించడం జరుగుతుంది. ఈ ఎంపిక కార్యక్రమంలో 60 మంది విద్యార్థులు ప్రాథమిక పాఠశాలల నుండి పాల్గొన్నారు. స్థానిక మండల విద్యాశాఖ అధికారి బుజ్జా నాయక్ సమక్షంలో జడ్పీహెచ్ఎస్ గోమారం నందు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో గోమారం క్యాంపస్ హెడ్ మాస్టర్ మండలంలోని పీడీలు కిషోర్ కుమార్, లతిఫా, శ్రీధర్ రెడ్డి ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సురేష్ సల్మాన్ రాజ్ చంద్, రామచంద్ర రెడ్డి,నర్సాగౌడ్, యాదవ రెడ్డి,మంజుల, శేఖర్ మరియు సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ సింధూర్ జవాన్ కు
# ఘనంగా సన్మానం.

శివంపేట. ప్రజా గొంతుకు న్యూస్,జూన్ 18:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, పెద్ద గొట్టిముక్కల గ్రామానికి చెందిన జవాన్ మధుసూదన్ రెడ్డి. ఇటీవల ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని తాజాగా స్వగ్రామానికి వచ్చారు. దీంతో మధుసూదన్ రెడ్డిని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వాలుదాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు బిక్షపతి, మండల నాయకులు మామిళ్ళ నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ కాశ ఆంజనేయులు చారి, ఆంజనేయులు, బూత్ అధ్యక్షులు బాల మల్లేష్,శంకర్,నర్సింలు, విట్టల్ నాయక్, అశోక్ పోచయ్య,వెంకటేష్ , బిజెపి నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ లో సామూహిక
# అక్షరాబ్యాసం

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడ్

మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో అంగన్వాడీ సెంటర్ లో సూపర్ వైజర్ ప్రమీల ఆధ్వర్యంలో సామూహిక అక్షరాబ్యాసం నిర్వహిచారు ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ ఆట పాట లతో అంగన్వాడీ లో విద్యాబోధన చేస్తారని అన్నారు ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ అరుణ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు

# పొగాకు బేళ్లను సందర్శించిన
# గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్
# పార్టీ ఇంచార్జి....

బిబాసు హనుమంతు నాయుడు
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 18 (ప్రజా గొంతుక ):





గద్వాల నియోజకవర్గం గట్టు మండలం మిట్టదొడ్డి,చాగదోన,ముచ్చోనిపల్లి,తుమ్మలపల్లె గ్రామాలకు చెందిన దాదాపు 80 మందిలి రైతుల 1000- 1100ల పొగాకు బేళ్లను గత 2 నెలల నుంచి కంపెనీ వారు కొనకపోవడంతో,రైతుల ద్వారా వెంటనే విషయం తెలుసుకొని మిట్టదొడ్డి ఆశ్రమం దగ్గరకు వెళ్ళి,రైతులు పార్టీ నాయకులతో కలిసి, బాసు హనుమంతు నాయుడు గారు సందర్శించారు. అక్కడే కంపెనీ యజమాని సునీల్ గారితో చారవాణి ద్వారా మాట్లాడి వెంటనే పొగాకు బేళు కొనుగోలు చేయాలని సూచించారు. వెంటనే కంపెనీ వారు స్పందిస్తూ మీ సూచన మేరకు తప్పకుండా 10-15 రోజుల్లో కొనుగోలు చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులు పండించిన పొగాకు పంట ను గత రెండు నెలల నుంచి కంపెనీ వారు కొనకపోవడం ఏమిటిఅని ప్రశ్నించారు....కంపెనీలు, వ్యాపారులు,దళారులు అంతా కలిసి రైతులను నిండా ముంచేస్తున్నారు అని మండిపడ్డారు...10-15 రోజుల్లో పొగాకు బేళ్లను కొనుగోలు చేయకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున కంపెనీ ఎదుట నిరసన చేస్తామని హెచ్చరించారు...ఈ కార్యక్రమంలో ఎల్లందొడ్డి రాజు నాయుడు,మద్దిలేటి, రాజు,నల్లగట్టు రాముడు,ఈరన్న,ఉరుకుందు,నరసింహులు,గోవిందు,వినోద్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా స్థాయికి ఎంపిక...

- మల్దకల్ మండల జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు,
- మల్దకల్ మండల విద్యాధికారి జి సురేష్ అభినందించారు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 18( ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా మల్లకల్ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు నేడు తెలంగాణ ప్రభుత్వ క్రీడ పాఠశాలలో ఎంపికలలో భాగంగా మల్దకల్ మండల స్థాయి నుంచి 9 మంది విద్యార్థినీ విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది.జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను మండల విద్యాధికారి జి.సురేష్ అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి సురేష్ గారు, జోగులాంబ గద్వాల జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ జితేందర్ ,ఫిజికల్ డైరెక్టర్లురజనీకాంత్ ,రత్నమాల ,సుహాసిని ,ఆనంద్ , ఫుట్బాల్ కోచ్ విజయ్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, లక్ష్మి, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.




# రైతుల భూ సమస్యలు
# తీర్చుడానికి భూభారతి చట్టం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 18 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం,కొంతాన్ పల్లి గ్రామంలో బుధవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి బాట రెవెన్యూ సదస్సులు భూభారతి చట్టం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి ప్రజలతో మాట్లాడుతూ గ్రామంలోని భూ సమస్యలు పూర్తిగా పరిష్కారం కానున్నాయని గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కమలాద్రి డిప్యూటీ తహసిల్దార్ షఫియోద్దీన్ మరియు ఆర్ఐ కిషన్ రెవెన్యూ సిబ్బంది మరియు మండల %యూజూ% మాజీ ఉపాధ్యక్షులు భూమలింగం (మురళి) రైతులు, గ్రామస్తులు మరియు %జఖ=% యువసేన సభ్యులు పాల్గొనడం జరిగింది.





RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 19 జూన్ 2025

# మాజీ ఎమ్మెల్సీ కొండామురళి వరంగల్ ఫైర్‌బ్రాండ్

## -వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకుబ్

**ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):**



"కొండా మురళి" ఆ పేరు లో ఉన్న సౌండ్ కు వరంగల్ లో ఆయనకు ఉన్న క్రేజ్ ఏ వేరు ఓరుగల్లు జిల్లా ప్రాంతంలో అన్నివర్గాల ప్రజలకి,నమ్ముకున్న కార్యకర్తలకి,నిత్యం అనునిత్యం అండగా ఉండే దమ్మున్న నాయకుడు మా కొండా మురళి నిత్యం పేదలు,కడు బీదలు కోసం ఆయన అహర్నిశలు పోరాటం చేస్తుంటాడు.నక్సలైట్లు,పోలీసుల మధ్య సంఘర్షణ పూరిత వాతావరణాన్ని తగ్గించేందుకు ప్రాణాలు కూడా లెక్క చేయకుండా అలుపెరగకుండా కృషి చేసిన జన నేత మా కొండా మురళి దొరతనం,పటేల్ తనం పేద ప్రజలకు ఒక శాపంగా మారిందని..అందుకే పటేల్,పట్వారి వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని ప్రాణాలకు ఎదురొడ్డి మరీ పోరాడిన ధీరుడు మన ఓరుగల్లు పులి బిడ్డ కొండా మురళి ఆఖరికి తన పేరులో కూడా పటేల్,రావు అనే పేరును పరిత్యాగం చేసిన గొప్ప నాయకుడు ఇప్పటి రాజకీయ వ్యవస్థలో ఎవరైనా ఉన్నారంటే అది కేవలం కొండా మురళి మాత్రమే పోలీసు ం నక్సలైట్ సంఘర్షణలో ఆయనపై నక్సలైట్లు కూడా ఫైరింగ్ చేశారు..ఆ కాల్పులను ఎదుర్కొంటూ తన శరీరం మొత్తం బుల్లెట్ల గాయాల పాలైన గాని మొక్కవోని సంకల్పంతో తను ఎంచుకున్న లక్ష్యం కోసం పేద ప్రజలకి న్యాయం చేయాలన్న సిద్ధాంతంతో ముందుకు వెళుతున్న మహా నాయకుడు.మా కొండా మురళీ అయితే,ఆయనకి గన్మెన్లు ఉండడం అనేది ఈరోజు కొత్త విషయం కాదు.దశాబ్దాలుగా కొనసాగుతున్న వ్యవహారం అది.ఆ విషయం ఈరోజు రాజకీయం చేయడం వారి కురుచ బుద్ధికి నిలువెత్తు నిదర్శనం.1993 నుంచే ఆయనకు గన్మెన్లు ఉన్నారు.సుమారు 25 సంవత్సరాల నుంచి ఆయన గన్మెన్ల నుండి సేవలు పొందుతున్నారు.కొన్ని సందర్భాల్లో గత పాలకులు ఆయనకు గన్మెన్లను తీసేసి ఆయన ప్రాణాలకు హాని తలపెట్టాలని చూసిన విషయం తెలిసిందే.ఆ సమయంలో కొండా మురళీ న్యాయస్థానాలను ఆశ్రయించి ఆయనకి గన్మెన్లను ఇవ్వాలని కోర్టు ప్రభుత్వానికి ఆదేశం ఇచ్చిన పరిస్థితి ఉంది.అప్పటికీ..ఇప్పటికీ ఓరుగల్లు గడ్డమీద పెద్ద మాస్ లీడర్ మా కొండా మురళి అంతటి మాస్ లీడర్ ఏ ప్రదేశానికి వెళ్ళినా వరంగల్లో ఆయన చూసేందుకు జనం పెద్ద ఎత్తున తరలివస్తారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆయన ఏ ప్రాంతానికి వెళ్ళినా కనీసం 1000 నుంచి 1500 మంది స్వచ్ఛందంగా ఆయన అభిమానులు ఆయన్ను చూసేందుకు తరలి వస్తారు.అటువంటి సందర్భంలోనే ఇటీవల ఆయన వరంగల్లో ఒక ప్రదేశానికి వెళితే..జనం భారీ స్థాయిలో తరలివచ్చారు.ఆ సందర్భంలో అక్కడ లా అండ్ ఆర్డర్ సమస్య రాకుండా ఉండాలని..స్థానిక పోలీసులు ఆయనకు ఎస్కార్ట్ ఏర్పాటు చేశారు.దాన్ని ఈ అగ్రకుల సోషల్ మీడియా,మోథెబరి నాయకులుగా చెప్పుకునే పెద్దకుల,పెద్దలు ఇష్యూ చేయడం,బీసీ లపై కుట్రగానే భావించాలి.మరి నిత్యం రంగారెడ్డి,వికారాబాద్ జిల్లాలో మన సీఎం రేవంత్ రెడ్డి తమ్ముళ్లు తిరుపతిరెడ్డి,కొండల్ రెడ్డికి ఏ విధంగా పోలీసులు,కలెక్టర్లు,పెద్ద ఎత్తున ఎస్కార్ట్ ఎందుకు ఇస్తున్నారు.?ఈ విషయంపై స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పగలరా?వరంగల్లో కడియం శ్రీహరి అల్లుడుకి పోలీసులు ఎందుకు ఎస్కార్ట్ ఇస్తున్నారు.?ఇదే వరంగల్ లో.. వేం నరేందర్ రెడ్డికి ఆయన కుటుంబీకులకు ఎందుకు పెద్ద ఎత్తున పోలీసులు ఎస్కార్ట్ ఇస్తున్నారు.?వాళ్లందరికీ పోలీసులు ఎస్కార్ట్ ఇస్తున్నప్పుడు..అక్కడి పోలీసులకు ఎటువంటి మెమోలు జారీ చేయనప్పుడు ..కేవలం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మా కొండా మురళికి ఎస్కార్ట్ ఇచ్చారని మెమో జారీ చేస్తున్నారంటే ఏమనుకోవాలి.అంటే ఈ ప్రభుత్వానికి, పోలీసులకి బీసీ లు అంటే అంత చిన్న చూపా?పోలీసులు,ప్రభుత్వం బీసీ వ్యతిరేకమా.?బీసీల అంటే గిట్టడం లేదా కాంగ్రెస్ ప్రభుత్వానికి.?రెడ్డి రాజ్యమా..?కాంగ్రెస్ ప్రభుత్వం అంటే..అగ్రకులాల రాజ్యమా?అనుకోవాలా?ఒకవేళ వరంగల్లో పోలీసులు కొండా మురళికి ఎస్కార్ట్ ఇచిన వారికి మెమోరీ ఇచ్చారు అంటే..వేరే ప్రాంతాల్లో కూడా అధికారంలో లేని వారికి ఎస్కార్ట్ ఇచ్చినపుడు వారికి కూడా పోలీసులు మెమో ఇవ్వాలి కదా.. వాళ్ళు నిజంగా పారదర్శకంగా వ్యవహరించి ఉంటే.ఇది కాంగ్రెస్ లో ఉన్న రెడ్డిల ద్వంద విధానం కాదా... కపటనీతి కాదా?ఒకవైపు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ..బీసీ సిద్ధాంతం..బీసీ నినాదం..బీసీలకు హక్కులు కాపాడాలి..బీసీలు వెనుకబడ్డ వాళ్ళు..వారి కోసం ప్రయత్నం చేస్తుంది మా పార్టీ అంటారు..ఇక్కడ తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం..ఒక బీసీ బిడ్డ కొండా సురేఖ,బీసీ నాయకుడు కొండా మురళికి పోలీసులు చిన్నపాటి రక్షణ ఏర్పాటు చేస్తే దాన్ని సహించలేకపోతున్నారు.ఈ రెడ్డి రాజకీయ నాయకులు.వారి చెంచాలు నాయకులు.పోలీస్ డిపార్ట్మెంట్ ఇచ్చే మెమోలు కావాలని బయట పెట్టింది ఎవరు?దీనికి వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ సమాధానం చెప్పాలి.?కావాలని బీసీ బిడ్డలైన కొండా మురళి,కొండా సురేఖ మీద ఉద్దేశపూరీత దాడి జరుగుతుంది.ఈ విషయాన్ని ఖండించేందుకు ఈరోజు బిసి సమాజం మరియు కొండా దంపతుల అభిమానులు అంతా ఏకమయ్యింది.అసలు సిసలైన కాంగ్రెస్ నాయకుడు కొండా మురళి మీద టిడిపి నుంచి వలస వచ్చిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఉండి బిసి నాయకులైన కొండా దంపతుల మీద దాడి చేయాలని చూస్తే చూస్తూ సహించేది లేదు.



## కార్మిక శాఖ మంత్రికి శుభాకాంక్షలు తెల్పిన సామ్రాజ్య లక్ష్మి

ప్రజా గొంతుక హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర మైనింగ్ అండ్ కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం వివేక్ వెంకట స్వామి ని మర్యాద పూర్వకంగా కలిసి పూలబోకేతో ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం అదనపు ప్రధాన కార్యదర్శిని నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి (రాధ).

# ఈ నెల 21 22 జరిగే జిల్లా సిపిఐ సభలనుసభలను జయప్రదం చేయండి

## పోస్టర్లు ఆవిష్కరించిన సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్

**ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్**



రామకృష్ణాపూర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ మంచిర్యాల జిల్లా 4 వ మహాసభల పోస్టర్ ల ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 21,22, తేదీలలో నిర్వహించడం జరుగుతుందని.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లు గా రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కోనమనేని సాంబశివరావు, జాతీయ నాయకులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొన్నారుకేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చినటువంటి వాగ్దానాలు అమలు పరచాలని ఈ మహాసభలో తీర్మానాలు చేస్తూ ప్రజా పోరాటాలు దృతం చేస్తూ ప్రజల మౌలిక సదుపాయాల కోసం నూతన బొగ్గు గనులను పునరుద్ధరించ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అదేవిధంగా సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని పెర్క్ పై ఇన్కమ్ టాక్స్ యాజమాన్యమే భరించాలని తదితర అంశాలపై ఈ మహాసభలలో చర్చలు జరిపి అనేక తీర్మానాలు చేయడం జరుగుతుందని అన్నారు. మొదటి రోజు 21న సాయంత్రం భారీ ప్రదర్శన బహిరంగ సభ జరుగును అని ఈ బహిరంగ సభకు ప్రజలు కార్యకర్తలు, ప్రజా సంఘాలు , యూనియన్ ,విద్యార్థి యువజన మహిళా సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు నక్క వెంకటాస్వామి కాదండి సాంబయ్య మదాసు శంకర్ కొమురెల్లి మారపెల్లి రవి మామిడి గోపీ గాజుల మణెమ్మ ఏనుగుల చిరంజీవి కరుకురి రాయలింగు మద్దెల శంకర్ తదితరులు పాల్గోన్నారు .

# రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు

ప్రభుత్వం అందించే రైతు భరోసా కు రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కంచర్ల మాధవరెడ్డి అన్నారు పట్టాదారు పాస్ బుక్కు బ్యాంక్ అకౌంట్ ఆధార్ కార్డు తీసుకొని రైతు భరోసా దరఖాస్తు ఫారం నింపి ఈనెల 20వ తారీకు వరకు వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులకుఅందజేయాలని కోరారు



# నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 18 :



మెదక్ జిల్లా.శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామానికి చెందిన పెద్దపులి కృష్ణ జయమ్మ దంపతులకు ఇటీవల రోడ్డు ప్రమాదంలో యాక్సిడెంట్ కావడం జరిగింది. పెద్దపులి కృష్ణ కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 60,000 వేల మరియు జయమ్మ గారికి 22,500 వేల రూపాయల చెక్కులను పిల్లుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవరెడ్డి , బొమ్మిడాలా శంకర్ మరియు యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొల్ల నాగయ్య , సంఁద్ర లక్ష్మయ్య ,బబ్బురి మల్లేష్ , బుర్ర విజయ్ గౌడ్ , బుర్ర శ్రీనివాస్ గౌడ్ , బబ్బురి శ్రీనివాస్ , పిల్లి మధు , గాండ్ల కిష్టయ్య , గుర్రాల బాలేష్, పెద్దపులి సతీష్ , గొల్ల స్వామి ,తలారి హనుమంతు , గులయ్య గారి రవీందర్ , పెద్దపులి కుమార్ , మస్కూరి కన్నయ్య , సంఁద్ర విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ రాఘవ బంగారు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే....

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 18 (ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా కేంద్రంలోని 7వ వార్డ్ దౌదర్ పల్లి లో జర్నలిస్ట్ రాఘవ బంగారు తండ్రి కొండపల్లి బోర్సగారి తెలుగు నాగన్న మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న నేడు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రాఘవ బంగారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే గారి వెంటనే జిల్లా సీనియర్ నేత జి వేణుగోపాల, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు,మాజీ కౌన్సిలర్స్ దౌలు, శ్రీను ముదిరాజ్, నాయకులు దౌలత్, వీరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# అచ్చంపేటలో రామ్ రహీం ఆటో యూనియన్ వినతి

400 గజాల స్థలం, ఇళ్ల స్థలాల కోసం ఎమ్మెల్యేకు వినతి పత్రం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /అచ్చంపేట :-




రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ తరఫున అచ్చంపేట ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ ని కలిసి, యూనియన్‌కు కమిటీ హాల్ నిర్మాణం కోసం 400 గజాల స్థలం కేటాయించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఆటో డ్రైవర్లకు సాధారణంగా సమ్మేళనాలు నిర్వహించేందుకు స్థిరమైన స్థలం లేకపోవడం వల్ల, ఇప్పటివరకు మార్కెట్ యార్డు లేదా ఊరి బయట చెట్ల కింద సమావేశాలు నిర్వహించుకోవాల్సి వస్తోందని వారు వివరించారు. యూనియన్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని, చలివేంద్రాలు, శివరాత్రి రోజున పండ్ల పంపిణీ, రంజాన్, మొహరంల సందర్భంగా పానకం పంపిణీ లాంటి సేవలు తమ ఆధ్వర్యంలో నిర్వహించారని వారు గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. "ఇందిరమ్మ ఇల్లు మాకు భవిష్యత్తుకు పునాది. మేము కూడా ఆ పథకంలో భాగమవ్వాలి" అని వారు తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నూతన కమిటీకి చిరు సన్మానం కూడా నిర్వహించారు. అధ్యక్షుడు మహబూబ్ అలీ, ఉపాధ్యక్షులు ఉస్మాన్, వెంకటేష్, గౌరవ అధ్యక్షులు ఆశు, సలహాదారులు ముస్తాకు, శ్రీనివాసచారి, ఖాజా, చందు, అఖిల్, హరిసింగ్, అక్బర్, నిరంజన్, జహంగీర్, మీడియా ఇంచార్జ్ ఉప్పునుంతల, అడ్డ ఇంచార్జ్ గోపాల్, సాయిబాబు, సరియ నాయక్, సునీల్, పాత బస్టాండ్ ఇంచార్జ్ కాజా మియా, కిట్టు, నరేష్, శివ, అక్రమ్, లక్ష్మణ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద ధన్వాడఇత్తనాలు ఫ్యాక్టరీ సందర్శనకు వెళ్తున్న రాష్ట్ర పౌర హక్కుల సంఘం నేతల అరెస్టును ఖండిస్తున్నాను...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 18 (ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం అయిజ మండల కేంద్రంలో ప్రజాసంఘాల నాయకులు సమావేశమై పెద్ద ధన్వాడ ఇత్తనాలు ఫ్యాక్టరీ సందర్శనకు వెళ్తున్న రాష్ట్ర పౌర హక్కుల నేతల అరెస్టును ఖండించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన పెద్ద ధన్వాడ గ్రామంలో నిర్మిస్తున్న ఇత్తనాలు ఫ్యాక్టరీని వెంటనే రద్దు చేయాలని కోరుతూ చాలాకాలంగా ప్రజలు కోరుతున్న విషయము తెలిసిందే ఈనెల నాలుగో తేదీన ఫ్యాక్టరీ యజమానుల గుండాయిజానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే ఆ సందర్భంగా జరిగిన ఆందోళనలో ఫ్యాక్టరీ యజమానుల కంటైనర్ ఇతర వాహనాలు ధ్వంసం అయ్యాయి ప్రజలు గత సంవత్సర కాలంగా వ్యతిరేకిస్తున్న అన్ని పార్టీలు మద్దతు పలుకుతూ ఫ్యాక్టరీని కట్టనీయబోమని రద్దు చేస్తామని హామీలు ఇచ్చి హామీలను మరిచి మళ్ళీ ఫ్యాక్టరీని నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారని తెలిసి ప్రజలు ఆందోళన గుర్రై వ్యతిరేకించారు ఈ సందర్భంగా ఈ ఆందోళనల నేపథ్యంలో 40 మంది అమాయక రైతులపై కేసులు బనాయించారు 12 మందిని అరెస్టు చేసి జైలుకు పంపారు 12 గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్న సందర్భంగా వారిని పరామర్శించడానికి వెళ్తున్న రాజకీయ పార్టీలను ప్రజాసంఘాలను పరామర్శించకుండగా అడ్డుకుంటున్నారు అదే రకంగా ఈరోజు రాష్ట్ర పౌర హక్కుల సంఘము నేతలు బాధిత గ్రామాలకు వెళ్లి ప్రజలకు ధైర్యం చెప్పడానికి నిజనిర్ధారణకు వెళ్తున్న సందర్భంగా అరెస్టుకు గురయ్యారు ఎర్రబల్లి చౌరస్తాలో అరెస్టు చేసి ఇటిక్యాల పోలీస్టేషన్లో ఉంచడం జరిగింది. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజాసంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీలు ఖండించాయి అరెస్టు అయిన వారిలో రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ ప్రొఫెసర్ నారాయణరావు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సుభాన్ జిల్లా అధ్యక్షులు జెక్క బాలయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఇతరులు ఉన్నారు వీరిని వెంటనే విడుదల చేయవలసిందిగా కోరుతూ పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు ఈ ఈ సమావేశంలో పౌర హక్కుల జిల్లా నేత విజయభాస్కర్ రెడ్డి టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగరదొడ్డి వెంకట రాములు టిడిపి నాయకులు సుధాకర్ గౌడ్, ప్రజాసంఘాల నాయకులు కృష్ణన్న పౌర హక్కుల నాయకులు ఆంజనేయులు ఎల్కూరు మహేష్ రైతు సంఘం నాయకులు కర్రెప్ప దేవదానం భీమన్న టిడిపి తదితరులు ఉన్నారు.

# మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డంవివేక్ వెంకటస్వామి.

తెలిపిన మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 18:



తెలంగాణ రాష్ట్ర కార్మిక,గనుల,ఉపాధి శాఖ మంత్రివర్యులుగా ప్రమాణ స్వీకారం చేసినా గడ్డం వివేక్ వెంకటస్వామి పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 18 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం, కొంతాన్ పల్లి గ్రామంలో బుధవారం రోజున రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి బాట రెవెన్యూ సదస్సులు భూభారతి చట్టం కార్యక్రమంలో శివంపేట్ మండల్ పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి ప్రజలతో మాట్లాడుతూ గ్రామంలోని భూ సమస్యలు పూర్తిగా పరిష్కారం కానున్నాయని గ్రామ ప్రజలకు చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు గ్రామం తరపున చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ కమలాద్రి, డిప్యూటీ తహసిల్దార్ శాఫియోద్దీన్, ఆర్ఐ కిషన్ , మరియు రెవెన్యూ సిబ్బంది, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, గ్రామ రైతులు, గ్రామ పెద్దలు అందరూ పాల్గొనడం జరిగింది.

# సచివాలయంలో మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వివేక్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల బుధవారం తెలంగాణా రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజి శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మినిస్టర్ ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించారుఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు , బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి , ఎమ్మెల్యే నాగరాజు పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ,చెన్నూరు నియోజకవర్గం నుండి పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసినారు

# ఎస్సై చొరవతో గుంత పూడ్చివేత

ప్రజా గొంతుక న్యూస్//నర్మేట





నర్మెట్ట నుండి జనగామ కు వెళ్లే ప్రధాన రహదారిలో విజయ డైరీ కేంద్రం దాటిన తరువాత రోడాన్ వద్ద మెయిన్ రోడ్డు పై ఏర్పడిన గుంతలు వాహనదారులకు ప్రమాదకరంగా మారడంతో నర్మెట్ట ఎస్సై నగేష్ చల్లా వెంకటేష్ సహకారంతో గుంతలను పూడ్పినట్లు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని అధికార పార్టీ హామీలు కొన్నిటిని అమలు చేస్తుంది

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




బోనకల్లు మండల కేంద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఇరుగు జానేసు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు స్థానిక సంస్థ ఎన్నికల్లో వస్తున్నాయని దానిని దృష్టిలో పెట్టుకొని కొన్ని కొన్ని పథకాలు అమలు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇది ప్రజలు రైతులు ప్రతి ఒక్కరూ దృష్టిలో పెట్టుకొని దీనికి తోడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం కొత్తగా ఇందిరమ్మ కమిటీలు వేశారు. వారి ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నప్పుడు ఇప్పుడు ఆ కమిటీ వారి ఈ స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజలు అధికార పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అసలు ఇల్లు లేని నిరుపేద కుటుంబాలు కాకుండా ఇల్లు ఉండి కమిటీ వారు ఇష్టానుసారంగా రాసుకుంటున్నారు పేద బడుగు బలహీన వర్గ ప్రజలు ఏమైతే మాకేంటి అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు అందుకే ప్రజలు ఎన్నికల్లో అధికార పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అర్హత ఉంది ఒక కుటుంబంలో ఇద్దరు ముగ్గురు కుటుంబాలు జీవిస్తున్నారు ఎప్పుడో ఇచ్చిన పెంకుటిల్లు కూలిపోతుంటే వాటిని గురించి పట్టించుకునే నాధుడు లేడని ప్రభుత్వాన్ని అడుగుతున్నారు.

# బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో మునిసిపాలిటీ కమిషనర్ కుపిర్యాదు

బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మునిసిపాలిటీ పరిధిలోని కంచరకుంట కాలనీలో గల నారాయణ స్కూల్ భవనం పరిమిషన్ మరియు 13వ వార్డ్ లో గల అంబిటాస్ స్కూల్ భవనం, శ్రీ చైతన్య స్కూల్ భావనలకు మునిసిపాలిటీ పరినిషన్ లేకుండా స్కూల్ నడుపుతున్నారని బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం ద్వారా పిర్యాదు చేయడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్,బిఆర్ఎస్వి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు లింగస్వామి, నాయకులు గంగాదేవి శివ, నోముల సుకుమార్ రెడ్డి, మహ్మద్ అలి, తదితరలున్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 19 జూన్ 2025

# చట్ట సభలల్లోమహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ప్రధాని నరేంద్ర మోడీ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ మరియు రూరల్ ఆధ్వర్యంలో అమృతకాలం వికసిత భారత్ సంకల్ప సభ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన మాట్లాడుతూ నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి అయిన సందర్భంగా 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంకల్ప సభ నిర్వహించడం జరిగింది. ప్రధానమంత్రి ఎన్నో సంస్కరణలను ఎన్నో పథకాలను దేశ ప్రజలకు అందిస్తూ వాటిలో ముఖ్యంగా నారీ శక్తికి కొత్త ఉత్తేజం అనే పథకం ద్వారా నారీ శక్తి వందన్ అదినీయం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. మొదటిసారిగా జాతీయ రక్షణ అకాడమీలో మహిళల చేరిక, ప్రధానమంత్రి మాతృ వందన యోజన ద్వారా 3.9 కోట్లకు పైగా గర్భిణీలకు 18,593 కోట్ల ఆర్థిక సాయం, ముస్లిం మహిళలకు న్యాయం దక్కిన త్రిపుల్ తలాక్ రద్దు, అందరికీ అందుబాటులో ఆరోగ్యం ఉండాలని ఆకాంక్షతో ఆయుష్మాన్ భారత్ ద్వారా 70 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజెన్లతో సహా 55 కోట్లకు పైగా ప్రజలకు వార్షికంగా ఐదు లక్షల ఉచిత వైద్యం, జాతీయ విద్యా విధానం 2020 తో ప్రపంచ స్థాయికి చేరిన భారత విద్యా వ్యవస్థ, ప్రధానమంత్రి యోజన ద్వారా 14,500 పాఠశాలల ఆధునీకరణ, రైతు సంక్షేమం పేరిట వరి మరియు గోధుమలకు క్వింటాలుకు 2369=00 రూపాయలు మరియు 2425=00 చేరుకున్న కనీస మద్దతు ధర, ఇన్ని పథకాలు ప్రవేశపెట్టిన నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలుపుకుంటూ నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేయడం మన అదృష్టం అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్ మాట్లాడుతూ పేదలకు సేవ అణగారిన వర్గాలకు గౌరవం దక్కేల ఎన్నో ప్రయోజనాలు తీసుకొచ్చారని కొనియాడారు. అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు రమణ గొని శంకరయ్య గుజ్జుల సురేందర్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకుని మల్లేశం ఆలె చిరంజీవి ముత్యాల భూపాల్ రెడ్డి రెక్కల సుధాకర్ రెడ్డి, బాత రాజు సత్యం, పోలోజు శ్రీధర్ బాబు, రమణ గోని దీపిక , ఈదుదల ఐలయ్య కాయితి రమేష్, మునగాల తిరుపతిరెడ్డి, తడక సురేఖ గోశిక నీరజ శాగ చంద్రశేఖర్ రెడ్డి వనం ధనంజయ, కడవేరు పాండు గోషిక పురుషోత్తం, కడారి ఐలయ్య,ఉడుగు విజయలక్ష్మి యాస అమరేందర్ రెడ్డి ,పబ్బుతి శేఖర్, తోకల సాయి పాలెం అశోక్ నల్ల శివప్రసాద్ గుండెబోయిన వేణు వంగాల రాము నాటి మల్లేశం గౌడ్ ఊదరి దివ్య బర్మ నాగరాణి మరియు సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రాబోవు స్థానిక ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటితోగెలిపించుకుందాం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



స్థానిక ఎన్నికల సందర్భంగా గుండ్ల బావి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ సమావేశం బుదవారం రోజు న నిర్వహించడం జరిగింది. రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధీజ మెజార్టీతో గెలిపించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను కార్యకర్తలను సమయత్వం చేయుట గురించి సమావేశంలో చర్చించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ జిల్లా పరిషత్ సభ్యులు చిలుకూరు ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పొనుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్,సుర్వి నరసింహా గౌడ్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ అంజయ్య గౌడ్,మాజీ మండల పరిషత్ వైస్ చైర్మన్ ఉప్పు భద్రయ్య, హాజరైనారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు పబ్బు రాజు గౌడ్ చిలుకూరు ప్రభాకర్ రెడ్డి ఎన్నికల దిశా నిర్దేశం చేస్తూ గుండ్ల బావి గ్రామపంచాయతీకి ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు కోటి 20 లక్షలు వెచ్చించి గుండ్ల బావి గ్రామపంచాయతీ అభివృద్ధి చేసిందని అదేవిధంగా సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు రైతుబంధు రైతు రుణమాఫీ వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ప్రతి కార్యకర్త రాబోయే ఎన్నికల్లో కష్టపడి పనిచేసి సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ముఖ్య నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు నందగిరి వెంకటేష్ గౌడ్, భీమిడి మల్లారెడ్డి, నందగిరి శ్యామ్ గౌడ,నందగిరి పరమేష్ గౌడ్, పిసాటి శ్రీధర్ రెడ్డి, పిశాటి అంజిరెడ్డి, యుద్ధం రెడ్డి, బుచ్చిరెడ్డి, అన్నపురెడ్డి, దామోదర్ రెడ్డి, ఆవుల మల్లయ్య యాదవ్, పల్లె వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అవధులు లేని ఆనందంలో అన్నదాత

## రైతు భరోసాతో అన్నదాతకు ఆదరువు కల్పించిన ప్రభుత్వం  మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాగొంతుక ( మెదక్ ప్రతినిధిజూన్ 18)



వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన మెదక్ జిల్లాలోని చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.వానాకాలం 2025 సీజన్ కు సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో అర్హులైన అందరి రైతులకు నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని అన్నారు. ఈ వివరాలకు అనుగుణంగా మంగళవారం సాయంత్రం వరకు జిల్లాలోని 2,25,485 మంది రైతుల ఖాతాలలో రూ.134.43 కోట్ల నిధులు ఇప్పటికే జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు.మిగతా రైతులకు కూడా ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయనుందని తెలిపారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు.కాగా, ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.%ఐదీ ఖీఖఅశ్రీబతీవ% అయిన వారు మరలా వారికి సంబంధించిన మండల వ్యవసాయ అధికారి కార్యాలయంకు వెళ్ళి సంప్రదించగలరు. జూన్ -5 లోపు కొత్తగా పట్టా పుస్తకం వచ్చినవారు వారి పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకం తీసుకొని సంబంధిత వ్యవసాయ అధికారి కార్యాలయంకు వెళ్ళి జూన్ -20 లోపు దరఖాస్తు చేసుకోవాలని వివరించారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ మంచిర్యాల జిల్లా నాలుగో మహాసభలు విజయవంతం చేయండి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్




బెల్లంపల్లి బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో ఈనెల 21, 22 తేదీల్లో జరుగు మంచిర్యాల జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రాలు సిపిఐ నాయకులు వీడుదాల చేసినారు అనంతరం వారు మాట్లాడుతూ , భారత కమ్యూనిస్టు పార్టీ ఈ దేశంలో 100 సంవత్సరాలుగా ప్రజల మౌలిక హక్కులకై కార్మికుల హక్కులకై భూమి లేని పేదలకు భూములు పంచి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలు నిర్వహించి అనేకమంది కామ్రేడ్స్ ను కోల్పోయి నా బి తెల్లగా మొక్కవోని ధైర్యంతో అలుపెరుగని పోరాటాలు నిర్వహించినది. కేంద్ర ప్రభుత్వము నిరంకుశ పాలన పాలను కొనసాగిస్తూ బడుగు బలహీన వర్గాల ను ప్రయోజనాలను విస్మరిస్తూ ఆపరేషన్ కగారు తో గిరిజనులను నక్సలైట్లను చంపుతున్నారు. నక్సలైట్లు తో శాంతి చర్చలు జరిపి శాంతిని చేకూర్చాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, పిలుపునిస్తూ ఈ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకట స్వామి బొల్లం పూర్ణిమ పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి పిలుపునిచ్చినారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ బి కే ఎం యు జిల్లా కార్యదర్శి గుండా చంద్రమాణిక్యం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కుంకుల రాజేష్ పట్టణ సహకార దర్శి బొల్లం తిలక్ అంబేద్కర్ పట్టణ నాయకులు గుండా ప్రశాంత్, అంబాల ప్రభుదాసు పాల్గొన్నారు.

# అరిటాకు భోజనం హొటల్ ప్రారంభోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండల కేంద్రంలో విజయవాడ హైవేలో చౌటుప్పల పద్మావతి ఫంక్షన్ హాల్ బిఈడి కాలేజ్ ఆవరణంలో అరిటాకు భోజన హొటల్ ప్రారంభోత్సవం జరిగినది ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం వివిధ రాజకీయ పార్టీ నాయకులు ప్రొప్రైటర్ గోగినేని కృష్ణ తేజ ఆహ్వాన మేరకు విచ్చేసినటువంటి వివిధ రాజకీయ పార్టీ నాయకులు చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మాజీ వైస్ ప్రెసిడెంట్ బత్తుల శ్రీశైలం, తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి వర్యులు బడుగు లక్ష్మయ్య ,సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ,పెద్దిటి బుచ్చిరెడ్డి, గుమ్మడి అంజిరెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ టిడిపి అధ్యక్షులు సుంకర జంగయ్య గౌడ్, టిడిపి మండల్ ప్రధాన కార్యదర్శి వర్గాల వెంకటేశం గౌడ్, టిఆర్ఎస్ నాయకులు భూమిరెడ్డి వెంకట్రెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిళ్ళ మురళి,ఉడుగు రమేష్, టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల పాపిరెడ్డి, నల్ల పర్వతాలు యాదవ్, గోవిందా చారి, తడక కోటేష్, కామిశెట్టి చంద్రశేఖర్, తూర్పునూరి నరసింహ గౌడ్, సుర్వి నరసింహ గౌడ్, బొడిగ బాలకృష్ణ, జఠంకి రవి, టీడీపీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలివెరు రాజు, మున్సిపల్ తెలుగు యువత అధ్యక్షులు బోదుల గణేష్, ముత్యాల ప్రభాకర్ రెడ్డి, తాడూరు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పదవికి అనర్హుడు కౌశిక్ రెడ్డి..ప్రణవ్..

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు యాదవ్



– ఎమ్మెల్యే పదవి అడ్డుపెట్టుకొని అరాచకాలు.– బీఆర్ఎస్ నేతలు ఫ్రస్ట్రేషన్ కు గురవుతున్నారు.– స్కాంలు బీఆర్ఎస్ చేస్తే,స్కీంలు ప్రవేశపెట్టి ప్రజాదరణ పొందుతున్నాము.– ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ విధానం.గెలిచిన 15 నెలల్లో కౌశిక్ రెడ్డి అనేక బెదిరింపులు,అరాచకాలు,అక్రమాలు చేసి హుజురాబాద్ పరువుతీస్తున్నాడనీ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తీవ్ర స్థాయిలో కౌశిక్ రెడ్డిపై మండిపడ్డారు.బుధవారం రోజున జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలో గల శ్రీభక్తఆంజనేయ స్వామి 33వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ తప్పు చేసాడు కాబట్టే కౌశిక్ రెడ్డి భయపడి ముందస్తు బెయిల్ కు పోయాడని,గతంలో సన్నిహితంగా ఉన్న గ్రానైట్ వ్యాపారి కుటుంబ సభ్యులు ఏకంగా ఎమ్మెల్యేపై కేసు పెట్టడం అంటే కౌశిక్ రెడ్డి ఏ విధంగా అరాచకం చేశాడో అర్థం అవుతుందని అన్నారు.ఎన్నికల్లో గెలిపించికపోతే చస్త అని సెంటిమెంట్ తో గెలిచి ఇప్పుడు కేసు కొట్టివేయమని కోర్టుకు ఎక్కారని,న్యాయస్థానాలు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసిన కౌశిక్ రెడ్డికి బుద్ధిరావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు.ఇలాంటివి ఇప్పటికైనా మానుకోవాలని అన్నారు...కౌశిక్ రెడ్డి పిచ్చి బీఆర్ఎస్ నాయకులకు పట్టింది..బీఆర్ఎస్ నాయకురాలు కవిత చెప్పినట్లుగా పార్టీలో దయ్యాలు ఉన్నాయని ఆ దయ్యంలో కౌశిక్ రెడ్డి మొదటి వరసలో ఉంటారని,కౌశిక్ రెడ్డి పిచ్చి బీఆర్ఎస్ నాయకులకు పట్టిందనీ అందుకనే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.కేటిఆర్ ఇంతకుముందు కొంచెం పద్ధతిగా మాట్లాడేవారని ఇప్పుడు కౌశిక్ రెడ్డి వెనక ఉండడం వల్ల ఆ పిచ్చి కేటీఆర్ కు పట్టినట్లుందని అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పై ఇంకోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమనీ హెచ్చరించారు.ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ విధానమని,గడిచిన పదిహేను నెలల్లో మా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో కాళేశ్వరం అవినీతి,ఫోన్ ట్యాపింగ్,కార్ రేసింగ్లో అవినీతి,గొర్ల స్కాంలాంటి అవినీతిలో కూరుకుపోయారని అన్నారు.దళారులను నమ్మకండి,అర్హులందరికీ దళిత బంధు అందజేస్తాం..దళిత బంధు విషయంలో లబ్ధిదారులెవరు దళారులను నమ్మిమోసపోవద్దని,గతంలో ఓట్ల కోసం మిమ్మల్ని వాడుకున్నారని ఓట్లు లేకపోయినా నా హుజురాబాద్ ప్రజల దళితుల కోసం ప్రభుత్వంతో మాట్లాడి దళితబంధు నిధుల విడుదలకు కృషి చేశామని అన్నారు.స్వచ్ఛందంగా అధికారులకు మీ పత్రాలు సమర్పించి నిధులు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల స్థాయి నాయకులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఎమ్మెల్సీ అంజిరెడ్డికి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు.

తెలియజేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండలరావు.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 18:



ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి బుధవారం పుట్టినరోజు సందర్భంగా భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెంకన్నగారి కొండల్ రావు శాలువా కప్పి ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం కొండల్ రావు మాట్లాడుతూ శివంపేట మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. దానికి అంజిరెడ్డి తనవంతు సహకారాన్ని అందిస్తానని తెలియజేయడం జరిగింది.



# ఇందిరమ్మ ఇళ్ల కు భూమి పూజ

ప్రజాగొంతుక (పాపన్నపేట జూన్ 18)

మండల కేంద్రమైన పాపన్నపేటలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు దోసని సువర్ణ లక్ష్మయ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆకుల శ్రీనివాస్ నరేందర్ గౌడ్ నిర్టలాక్షప్ప ఎండి కలీం మరియు పాపన్నపేట గ్రామపంచాయతీ కార్యదర్శిమరియు గ్రామ పంచాయతీ సిబ్బంది ఆకుల కృష్ణ వంజర్ అరవింద్ మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు. డ్రైవింగ్.ఇది ఎక్కడికి దారి తీసూను??..

ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం'

ఇది మనందరికి తెలిసిన నినాదమే. ప్రతి ఆర్టీసీ బస్సులో కనిపించే వ్యాక్యమే. అయితే ఈ వీడియో చూస్తే మాత్రం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం నిజంగా సేఫేనా అని డౌట్ రావటం ఖాయం. ఎందుకంటే బస్సులోని ప్రయాణికుల ప్రాణాలను పణంగా పెడుతూ ఓ డ్రైవర్ చేసిన నిర్లక్ష్యపు డ్రైవింగ్ అలాంటిది మరి. సెల్‌ఫోన్ చూస్తూ ఆర్టీసీ డ్రైవర్ బస్సు నడిపిన ఘటన ఇప్పుడు కలకలం రేపుతోంది. వరంగల్ టు ఖమ్మం. వెళ్ళు ఆర్టీసీ బస్సులో ఈ ఘటన. బుధవారం 18వ తేదీన జరిగిన ఈ సంఘటన పట్ల. ప్రయాణికులు డ్రైవర్ పైన కండక్టర్ పైన.. ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. సెల్ ఫోన్ వాడుతూ డ్రైవింగ్ చేయడం తప్పు అని తెలిపిన సదరుతో దురుసుగా ప్రవర్తిస్తూ అసభ్య పారజాలతో. మాట్లాడిన డ్రైవర్..నిర్లక్ష్యపు డ్రైవింగ్ పట్ల అలాగే ప్రయాణికుల పట్ల.అసభ్యంగా మాట్లాడిన డ్రైవర్ పైన.%=ుజ వీణ% సర్జినర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని. ప్రయాణికులు.డిమాండ్ చేస్తున్నారు



# ట్రాఫిక్ రూల్స్. పాటించండి...

-గద్వాల జిల్లా ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు,

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నేడు సాయంకాల సమయంలో వాహనదారుల సంరక్షణకై ట్రాఫిక్ రూల్స్ పాటించాలని.. ఎస్సై బాలచంద్రుడు అన్నారు.అలాగేఇన్సూరెన్స్ ,డ్రైవింగ్ ,లైసెన్స్ ,డ్రం కింగ్ ,డ్రైవింగ్, నంబర్ ప్లేట్లు , హెల్మెట్, మరియు వాహనం మీదా త్రీ నంబర్స్ పోకూడదు, మరియు అలాగే టూ నంబర్స్ మాత్రమే అన్నారు.ఇవన్నీ వాహనదారులు తప్పకుండ పాటించాలని తెలియపరిచారు.

# ధర్మ రక్షా న సమితి ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల,మండలం రఘు థియేటర్ మెయిన్ రోడ్డు లో ధర్మ జాగరణ సమితి వారి ఆధ్వర్యంలో ధర్మ రక్షాన సమితి నీ బుధవారం నాడు ఎన్నుకోవడం జరిగింది.ప్రతి మంగళవారం ధర్మ రక్షా ఆధ్వర్యంలో గ్రామం లో ఆలయ కేంద్రంగా సత్సంగం ఒక గంట సేపు నిర్వహించాలని తీర్మానించారు.ఈ కార్యక్రమం నిర్వహించు టకు సంయోజక్ గా శ్రీమతి బొజ్జ రాధిక,సహ సంయోజక్ గోరి%శీ%ట్ల వెంకటేశ్వరరావు,కమిటీ సభ్యులుగా శ్రీమతి టి.వరలక్ష్మి,బి.రాజ్యలక్ష్మి, కె.రాధిక.ఎం.సరస్వతి, ఎం.విజయ, జె. రాజేశ్వరి, ఎన్నుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో ధర్మ జాగరణ సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహ సంయోజక్ మేడూరి సుబ్రహ్మణ్యం, మండల హంస కాలిన కార్యకర్త కూరపాటి వీర్రాజు తదితరులుపాల్గొన్నారు.

# శ్రీ గురు పీఠంలో జేష్ఠ బహుళ అష్టమి ప్రత్యేక పూజలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 18:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,శ్రీ గురు పీఠం గూడూరులోని శ్రీ దత్తాత్రే మహా స్వామి పంచాయతనం మరియు శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయంలో గురువారం రోజున జ్యేష్ఠ బహుళ అష్టమి సందర్భంగా భక్తులచే అభిషేక అర్చనలు, దత్తాత్రేయ స్వామి స్తోత్రం పఠణము, దత్తాత్రేయ స్వామి హారతి, షిరిడి సాయి మధ్యాహ్న హారతులు, ఉంటాయి తదుపరి అన్నప్రసాద వితరణ ఉంటుందని భక్తులందరికీ శ్రీ గురు పీఠం చాటిబుల్ ట్రస్ట్ తరపున భక్తులందరికీ తెలియజేస్తున్నాము. భక్తులందరూ పూజా కార్యక్రమాలకు విచ్చేసి గురుదేవుల కృపకు పాత్రులు కావాలని కోరుతున్న గురుపీఠం టెస్టు ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ తెలిపారు.

# భూ భారతి వల్ల రైతులకు న్యాయం చేయండి

కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్:



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్పూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పడగల్ల ఆనంద్,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మాసాని పెంటయ్య పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆనంద్ మాట్లాడుతూ రెవెన్యూ భూముల గురించి చాలామంది రైతులు బాగా నష్టపోయారు.ల్యాండ్ మిస్సింగ్ కావడం కొంతమందికి సక్ సేషన్ డాటా ఎంట్రీ డీఎస్ పెండింగ్ కొత్త బుక్కులు రాకపోవడం బాధాకరం అన్నారు. అదేవిధంగా చాలా మంది రైతులకు భూములు ఆన్లైన్ కాకపోవడం దీనివలన ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు వారికి అందడం లేదని అన్నారు. కావున ఈ విషయంలో రెవెన్యూ అధికారులు దృష్టి సారించి రైతులకు న్యాయం చేయాలని కోరినారు.రెవెన్యూ సదస్సు నామమాత్రంగా చూడొద్దని,రెండు నెలలు ఈ భూముల పరిష్కారం కాలేని పక్షంలో పెద్ద ఎత్తున రైతులు తహసీల్దార్ కార్యాలయానికి వస్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# "రైతు భరోసా" పై అసత్య ప్రచారాలు.. పాండురంగారెడ్డి

బిఆర్ఎస్ చేస్తున్న అసత్య ప్రచారాలపై మండిపడ్డ పాండురంగారెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



మిగులు రెవిన్యూ బడ్జెట్ తో వున్న తెలంగాణ రాష్ట్రాని తమ స్వార్థ ప్రయోజనాలకొరకు,అవినీతి అనాలోచిత అహంకార దోపిడి నిర్ణయాలతో ఆర్థికంగా రాష్ట్రాన్ని దివాలా తీయించి కుంచిత భావాలతో అసత్య ఆరోపణలతో ప్రజలను నమ్మించి తమ ఉనికిని కాపాడుకోవాలని పేక్ పేడ్ ఆర్టిస్ట్ లతో అవాస్తవాలను ప్రచారం చేయిస్తూ రైతులను రెచ్చగొట్టి లబ్ధిపొందకుండా కుట్రలకు తెరలేపిన ప్రతిపక్ష పార్టీలు ముఖ్యంగా బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య నమొద్దు అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. బుధవారం విలేఖరులకు అందజేసిన ఒక ప్రకటనలో పాండురంగా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల ఆర్థిక శ్రేయస్సు కోసం 'రైతు భరోసా' పథకం ద్వారా మరో ముందడుగు వేసింది. మూడు ఎకరాల వరకు భూమి కలిగిన రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈ పథకం నిధులను జమ చేయబడింది ఈ సందర్భంగా రూ.1,551.89 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులు రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వ్యవసాయ రంగంలో స్థిరత్వాన్ని తీసుకొస్తాయి అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 16తారీఖున ప్రారంవిన రైతు భరోసా డబ్బులు రైతులందరి ఖాతాల్లో రానున్న 25 తేది వరకు రైతు భరోసా డబ్బులు జమ అవుతాయి అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బటన్? నొక్కగానే రైతుల ఖాతాల్లో భరోసా నిధులు టింగ్? టింగ్? మంటూ జమవుతున్నాయని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం ఒక చరిత్రాత్మక నిర్ణయం అని కొనియాడారు. రాష్ట్రంలో సాగులో ఉన్న 1.49 కోట్ల పైబడి ఎకరాలకు నిధులు ప్రజా ప్రభుత్వం జమచేస్తుందని అన్నారు.

# దేశ ప్రధానిని అవమానిస్తున్న బడంగ్పేట్ కమిషనర్పైబీజేపీఆగ్రహం

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




బడంగ్పేట్ మున్సిపల్ కార్యాలయంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటాన్ని తొలగించడం, బీజేపీ నాయకులు ప్రశ్నించిన తర్వాత మళ్లీ పెట్టడం బాధాకరమని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు."కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు స్వయంగా కమిషనర్ కి ప్రధాని మోదీ చిత్రపటాన్ని అందించాను. తొలుత దాన్ని కార్యాలయంలో పెట్టి, కొంతమంది రాజకీయ నేతల ఒత్తిడికి భయపడి తీసివేయడం అత్యంత నిందనీయం. మళ్లీ మేము ప్రశ్నించినప్పుడు మాత్రమే తిరిగి పెట్టడం వాళ్ల అసలైన స్వభావాన్ని చూపిస్తోంది" అని ఆయన విమర్శించారు.దేశ ప్రధానిని అవమానించే కమిషనర్ కి పదవిలో ఉండే అర్హత లేదు.ఇది ఫోటో విషయం కాదు ు ఇది దేశ గౌరవానికి తూట్లు పొడిచే చర్యగా ఆయన పేర్కొన్నారు.బీజేపీ దీన్ని తీవ్రంగా ఖండిస్తోంది. ప్రజల గౌరవాన్ని దూషించే ఈ తీరును ఎంతమాత్రం సహించదని రామకృష్ణారెడ్డి హెచ్చరించారు.

# దళిత మహిళలపై దాడికి పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేయాలి

ఎంఎస్ పీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ డిమాండ్......
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



కామేపల్లి మండల పరిధిలోని పింజరమడుగు గ్రామంలో దళిత మహిళలపై దాడులకు పాల్పడి కులం పేరుతో దూషించిన దోషులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని ఎంఎస్ పీ ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పింజరమడుగు గ్రామంలో దాడిలో గాయపడిన చిప్పలపల్లి శ్రీనివాసరావు, ఆనంద్, లతో పాటు దాడిలో గాయపడిన మహిళలను ఎమ్మార్పీఎస్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. అధికార పార్టీ నాయకులు దౌర్జన్యంతో దళితులపై దాడులు చేయటం సరైన విధానం కాదని అన్నారు. మరోసారి దళితులపై దాడి చేయాలంటే భయపడే విధంగా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకుల దాడిలో చిప్పలపల్లి శ్రీనివాసరావు తీవ్రంగా గాయపడ్డాడని ఆయన ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.పోలీస్ అధికారులు తక్షణమే విచారణ చేపట్టి దోషులను అరెస్టు చేయాలని,లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ సీనియర్ నాయకులు పగిడిపల్లి ప్రభాకర్, మామిడాల మోహన్ రావు, ఆదూరి ప్రసాద్, కాపా ప్రసాద్ మాదిగ సింగరేణి మండలం నాయకులు ఆదెర్ల రాములు, ఉపేందర్ అంజయ్య, నాగేంద్ర బాబు శ్రీనివాస్ పాలె మదు నాయకులు కార్యకర్తలు బాధితులు తదితరులు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 19 జూన్ 2025

# ఊరికో బస్సు.. ఇంటికో దీపం నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేసింది

**డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క...... ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు**

మహిళల 186 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలకు ఆర్థిక శాఖ 6,210 కోట్లు చెల్లించింది ఏమైపోతుందో అనుకున్న ఆర్టీసీని లాభాల బాట పట్టించాంమహిళలతో బ్యాటరీ బస్సులు కొనుగోలు చేయించి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నాం ఆర్టీసీ స్థలాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయండి మధిర బస్ స్టాండ్ శంకుస్థాపన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పాల్గొని మాట్లాడుతూ ఊరికో బస్సు, ఇంటికో దీపం పేరిట నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి కాలం నుంచి రాష్ట్రంలో అభివృద్ధికి బాటలు వేసామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో 10 కోట్లతో నిర్మించనున్న బస్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, 10 కొత్త బస్సుల ప్రారంభం అనంతరం ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించారు. ఊరికో బస్సు నినాదంతో రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని, కరెంటు లేని ఇల్లు ఉండదని ఇంటికో దీపం పేరుతో ప్రతి ఇంట్లో విద్యుత్ వెలుగులు విరజిమ్మలనేది కాంగ్రెస్ ప్రభుత్వాల సిద్ధాంతం అన్నారు. నేటి వరకు ఈ విధానాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నాం అన్నారు. గత పది సంవత్సరాలపాటు అధికారంలో ఉన్నవారు ఆర్టీసీని నిర్లక్ష్యం చేశారని అన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ తక్కువ ధరతో సామాన్యునికి రవాణా సౌకర్యం కల్పించే ఎర్ర బస్సును ఆర్టీసీని నిలదొక్కుకునేలా ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టింది అన్నారు. నిజంగా ప్రజల పట్ల నిబద్ధత, ఆలోచన ఉన్నవారే ఈ తరహా ఆలోచన చేస్తారు అన్నారు. ఆర్టీసీని లాభాల బాట పట్టించేందుకు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ నిత్యం కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం అభినందించారు. ఏమైపోతుందో అనుకున్న ఆర్టీసీని ప్రజా ప్రభుత్వం లాభాల బాట పట్టించిందని, జనాభాలో సగభాగమైన మహిళలను గౌరవించుకునేందుకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించామన్నారు. రాష్ట్రంలోని మహిళలు. ఒక మూల నుంచి మరో మూలకు బడి గుడి ఆసుపత్రి, మహిళా కూలీలు పొలాలకు వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అరగంటలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో మహిళలకు 186 కోట్ల జీరో టికెట్లు జారీ చేయగా 6,250 కోట్లు ఆర్థిక శాఖ ఆర్టీసీకి చెల్లించాల్సి ఉండగా ఇందులో ఇప్పటికే 6,210 కోట్ల రూపాయలు ఆర్టీసీకి చెల్లించాం అన్నారు. మహిళల ఉచిత ప్రయాణాలతో ఆర్టీసీ బస్సులు నిండుగా పూర్తి సామర్థ్యంతో రాష్ట్రంలో తిరుగుతున్నాయి అన్నారు. ఆర్టీసీకి ఆదాయం కల్పించడంతోపాటు మహిళలను మహాలక్ష్మి లుగా గౌరవించుకుంటున్నామని డిప్యూటీ సీఎం తెలిపారుమారుతున్న కాలానికి అనుగుణంగా బస్సులు బస్టాండ్లు ఆధునికీకరణ జరుగుతున్నాయని తెలిపారు. మధిర బస్టాండ్ పరిసరాల్లో నీళ్లు నిలబడుతున్నాయని చెప్పగానే రవాణా శాఖ మంత్రి నివేదిక తెప్పించుకొని ఆర్టీసీ బోర్డులో ప్రవేశపెట్టి పది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ కు మధిర నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. అత్యాధునిక వసతుల తో, నాణ్యతతో మధిర బస్టాండ్ పనులు త్వరితగతిన పూర్తి కావాలని డిప్యూటీ సీఎం అన్నారు. మధిర లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయి, ఆర్టీసీ డిపో డ్రైనేజీనీ అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు. మధిర నియోజకవర్గ అభివృద్ధికి బస్టాండ్ ఆయూ పట్టు అన్నారు. బ్యాటరీతో నడిచే 600 బస్సులను మహిళా సంఘాలకు ఇచ్చాం, రాబోయే రోజుల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకుల నుంచి లింకేజీ ఇప్పించి, బస్సులు కొనుగోలు చేయించి, ఆ బస్సులను ఆర్టీసీకి లీజుకు ఇప్పించి మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆర్టీసీ సంస్థ భవనాలపై సోలార్ ఉత్పత్తికి రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసుకొని సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.










## ఇబ్రహీంపట్నం నూతన సీఐ గా ఎం మహేందర్ రెడ్డి



ప్రజాగొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం నూతన సీఐ గా ఎం మహేందర్ రెడ్డి నియమితులైనట్లు రాచకొండ కమీషనర్ సుధీర్ బాబు ఆర్డర్ జారీ చేశారు. మహేందర్ రెడ్డి గతంలో భువనగిరి స్పెషల్ బ్రాంచ్ లో పని చేశారు. రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ఇబ్రహీంపట్నం సీఐ ఐ. జగదీష్ ను సిసిఎస్ ఎల్బీనగర్ కు బదిలీ చేస్తూ రాచకొండ కమీషనర్ జి. సుధీర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు.

## వికసిత్ భారత్ సంకల్ప సభ విజయవంతం

**రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు. కులకచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):**



వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ 11 సంవత్సరాల పరిపాలన విజయవంతంగా కొనసాగుతున్న సంధర్భంగా కుల్కచర్ల మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సంకల్ప సభని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా బీజేపీ యొక్క విజయాలను వివరిస్తూ,కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించడం జరిగింది.కరోన కష్టకాలాల్లో నరేంద్రమోదీ యొక్క సూచన, సలహాల వలన కరోనానీ నియంత్రించి ప్రపంచ దేశాలకు కరోనా ఇంజక్షన్స్ అందించిన ఘనత భారత దేశానికి దక్కుతుందిని అన్నారు.మొన్న ఆపరేషన్ సింధుర్ పేరిట పాకిస్తాన్ ని భయపెట్టించిన మేధావనీ కొనియాడారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో కూడా కేంద్ర ప్రభుత్వ వాటా ఉందని తెలిపారు.అదేవిధంగా బీజేపీ సెంట్రల్ అడ్వైజరి కమిటీ మెంబర్ ఘనపూర్ వెంకటయ్య, జిల్లా కార్యదర్శి గిరిగంటి కేశవులు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మాట్లాడుతూ వానకాలం దృష్టిలో పెట్టుకొని ప్రధానమంత్రి 3 నెలల ఉచిత బియ్యం భారతదేశ మొత్తం పంపిణీ చేయడం హర్షించ దగ్గ విషయమని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం తమ అనుచరులకు మాత్రమే ఇవ్వడం సమంజసం కాదని అన్నారు.నిజమైన లబ్ధిదారులకు కాకుండా కమిషన్ కొట్టు ఇందిరమ్మ ఇల్లు పట్టు అనే విధంగా వ్యవహరించడం కరెక్టు కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజయ్య,మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు స్థానిక మాజీ సర్పంచ్ సౌమ్య వెంకట్ రామ్ రెడ్డి ,చౌడపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్,బాలకిష్ట రెడ్డి,కమ్మరి మొనాచారి,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భీమయ్య,సందని బిచ్చయ్య,రవీందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్, ఉపాధ్యక్షులు కొండా అంజి, వెన్నచెడ్ రాజు,కార్యదర్శి సుంకు మల్లేశం,రామచంద్రయ్య,రాజశేఖర్, మాసన్న,బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్ర ఇంచార్జ్ లు,పాల్గొన్నారు.

## హావేలీ ఘన్పూర్ మండలంలో విస్తృతంగా పర్యటించినజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాగొంతుక (హవేలీఘన్పూర్ జూన్ 18)





బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ మెదక్ ఆర్డీవో రమాదేవి, హవేలీ ఘన్పూర్ తాసిల్దార్ సింధూ రేణుకతో కలిసి మండలంలోని ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హవేలి ఘనపూర్ మండల కేంద్రంలో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని, మద్దులవాయి, గ్రామములో మరో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశీలించడం జరిగిందని స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ , జిల్లా ఎలక్ట్రిసిటీ స్టోర్, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ తదితర నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వ స్థలాలను పరిశీలించడం జరిగిందని క్షుణ్ణంగా డీటెయిల్ మ్యాప్ తయారు చేయమని తాసిల్దారును ఆదేశించడం జరిగిందన్నారు. తదుపరి చర్యలు చేపడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం మండల రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



మహేశ్వరం మండల రైతుల కోసం బీఆర్ఎస్ పార్టీ తరుపున మేము విన్నమించేది హెచ్చరించేది ఏమనగా మా మహేశ్వరం మండలం లోని రైతుబందుకు అర్హులైన రైతుల మొత్తం 13,470 మంది గాను వ్యవసాయ యోగ్యమైన భూమి 19,817 ఎకరాల భూమి కలదు. గత ప్రభూత్వం ప్రతి సంవత్సరం రెండు దఫాలుగా అంటే ఖరీఫ్, రవీ పంటలకు గాను క్రమం తప్పకుండా ఎకరానికి రూ 5,000/- చొప్పున రైతుల ఖాతాలో జమచేయడం జరిగింది. కాని ఈ ప్రభత్వం వచ్చిన రెండు సంవత్సరాల నుండి ఏ ఒక్క రైతుకు రైతుబందు ఇచ్చిన పాపాన పోలేదు. మరియు ఎలాంటి ఆంక్షలు లేకుండ మొత్తం రైతులకు రైతుబందు ఇస్తానని ప్రగల్బాలు పలికి మా యొక్క మహేశ్వరం మండలాన్ని మినహాయిస్తూ పథకాన్ని కొనసాగిస్తామని చెప్పడం హస్యాస్పందంగా ఉంది..ఈ పభూత్వం రైతు వ్యతిరేక విదానాలను కొనసాగిస్తే రెతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికార పార్టీ నాయకులను, కార్యకర్తలను అధికారులను గ్రామాలలోతిరుగనివ్వబోమని హెచ్చరిస్తూ మహేశ్వరం మండలం లోని మొత్తం 13.470 మంది రైతుల ఖాతాలకుగాను,19,817 ఎకరాలకు రైతుబందు వేసేవరకు యావత్ మహేశ్వరం మండల రైతుల పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తూ ఉంటామని ఒకవేళ మీరు ఇలాంటి రైతు వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభూత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈ పథకం ద్వారా కేవలం మహేశ్వరం మండల రైతులకు వందల కోట్ల రూపాయలు బకాయి పడ్డారు. ఈ రోజున రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తూ ఈ రోజు మొదలుకొని రెండు రోజలలలో రైతుబందు మొత్తాన్ని రైతుల ఖాతాలో వేయని మెడల వ్యవసాయ కార్యాలయాన్ని తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని మహేశ్వరం రైతుల పక్షాన హెచ్చరిస్తున్నాము... కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ వైస్ చైర్మన్ దేవరపల్లి.వెంకటేశ్వర రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంగోత్.రాజు నాయక్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల.చెంద్రయ్య ముదిరాజ్, పోతర్ల,అంబయ్య, స్వర్ణగంటి.ఆనందం, మునగపాటి. నవీన్, కొత్తపల్లి.దేవరం, దేవుల నాయక్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఆదిల్ అలీ, పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని.ప్రభాకర్, మాజీ సర్పంచులు కొర్పోల్ ప్రభాకర్ రెడ్డి, బందారి.పాండు, సిల్వా రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రాయప్ప, మాజీ ఉపసర్పంచ్ నర్సింగ్, గ్రామ శాఖ అధ్యక్షులు దుద్దు.కృష్ణ యాదవ్, శివ, బొల్లు శ్రీశైలం, వంగూరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు...

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

పేదవారి సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన నాయకులు.పరిగి బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో హరిజన వాడాలో డిసిసి అధ్యక్షులు,పరిగి శాసనసభ్యులు డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారంగా స్థానిక కాంగ్రెస్ నాయకులుతో కలిసి నిరుపేదలైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజచేసి ప్రొసీడింగ్స్ పత్రం పరిగి బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణారెడ్డి,మాజీ ఎంపిటిసి చెలిమిళ్ళ ఆనందం,మార్కెట్ కమిటీ చైర్మన్ తుప్పలి వెంకటేశం,డైరెక్టర్ నాగని ఎల్లయ్య, మాజీ డైరెక్టర్ కాముని పల్లి వెంకటయ్య,సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్,దొమ్మ బాబు,తుప్పలి వెంకట్ రాములు, పోతగల బాలకృష్ణ,తుప్పలి బాలకృష్ణ,దొమ్మ వెంకట్,కొడుదుటి భాను,ఇదిగల భీమయ్య,ఇదిగల ఎల్లయ్య,ఇదిగల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా అందించిన కాంగ్రెస్ ప్రభుత్వానికికృతజ్ఞతలు.

తెలియజేసిన ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 18:



వానకాలం పంట రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అనతి కాలంలో రైతు భరోసా రైతులకు 1ఎకరాకు 6000 చొప్పున రైతుల ఖాతాలో బుధవారం రోజు వరకు 4 ఎకరాలలోపు రైతు ఖాతాలో పెట్టుబడి సహాయం ఆర్థిక సహాయాన్ని అందజేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి శ్రీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి, మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన మెదక్ జిల్లా ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎంతో మేలు చేసిన ప్రభుత్వంగా ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎంతో సమన్వయంగా గత ప్రభుత్వంలో చేయలేని విధంగా ఈ ప్రభుత్వంలో ఎంతో మేలు ప్రజలకు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్ మాట్లాడడం జరిగింది.

# దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ కు ఎమ్మెల్యే గాంధీ ఘనంగా నివాళులు

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 18 (ప్రజాగొంతుక) :

మాగంటి గోపినాథ్ దశ దినకర్మ కార్యక్రమం బుధవారం జెఆర్సి కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, ఎమ్మెల్సీ దాసోజ్ శ్రావణ్ కుమార్, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ లు పాల్గొని గోపినాథ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడుసుమిల్లి వెంకటేశ్వర రావు, పాతురి వెంకట్రావు, సాంబశివరావు, విజయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో ఎమ్మార్పీఎస్ పండుగ వాతావరణం

మహేశ్వరం మండలంలో గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండాలు మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇంచార్జ్ బక్కని రవి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ సభలు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరంమండలంఅమీర్ పేట్ గ్రామంమహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా జులై 7 ఎంఆర్పిఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండగ వాతావరణంలా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించడం కోసం అకెనపల్లి గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇంచార్జ్ బక్కని రవి మాదిగ సభ అధ్యక్షత వహించగ ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మరియు రంగారెడ్డి జిల్లా కో-ఇంచార్జి చెడుపల్లి రఘువరన్ మాదిగలి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది.ఎమ్మార్పీఎస్ ఉద్యమ చరిత్రను, కమిటీ అవశ్యకతను, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, మాదిగల కర్తవ్యాన్ని వివరిస్తూ జులై 7న గ్రామంలో %వీ:రూ% జెండా గద్దె నిర్మాణం చేసుకొని ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని, అన్ని కులాల ప్రజల్ని ఆహ్వానించి పండగ వాతావరణంలా ఘనంగా జరపాలని తెలుపుతూ జాతి ప్రజల్ని చైతన్యం చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ 30 ఏళ్లుగా సాధించినటువంటి లక్ష్యాలు అనగా వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్స్ వికలాంగుల పెన్షన్స్ ఉద్యోగాలలో రిజర్వేషన్లు రేషన్ బియ్యం కోట పెంపు ఆరోగ్యశ్రీ సాధించిన ఘనత సమాజంలో వెనుకబాటుతనానికి గురైన ప్రతి కులం వెనుక నిలిచినటువంటి ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ కొనియాడారు మాదిగలనే చెప్పుకోవడానికే ఆలోచించినా జాతిని దేశ అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ వరించడం జాతి లక్ష్యాన్ని మాదిగల మీద ప్రభుత్వాలకు ఉన్న ప్రేమను తెలియజేసిందని , మందకృష్ణ మాదిగ గారితో పాటు యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవం అని కొనియాడారు..... భవిష్యత్తులో మా జాతి నాయకుడు తీసుకున్న నిర్ణయాలను పూజా తప్పకుండా పాటించాలని తన ఆలోచనలకు అనుగుణంగా మాదిగ సమాజం జాతి విలువను తెలుసుకుని ఎమ్మార్పీఎస్ లో భాగస్తులు అవ్వాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది నూతనంగా ఎన్నుకోబడే గ్రామ కమిటీలు పూర్తిస్థాయిలో మాదిగల సమాజం కోసం ఎమ్మార్పీఎస్ ఏ విధంగా కృషి చేసిందో అదేవిధంగా ముందు కు సాగాలని మన నాయకుడి ఆలోచనని అనుసరిస్తూ చాతిని ముందు ఉంచేలాగా కృషి చేయాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది అమీర్పేట్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు :: ఎర్ర తొంట సంతోష్ సెల్ :9966109643 ఉపాధ్యక్షులు :: కర్రే యాదగిరి సెల్: 9347952090 ప్రధాన కార్యదర్శి :: మంచినీళ్ల హనుమంతు సెల్:9848284104కార్యదర్శి :: కల్వకోత దినేష్ ఎంఎస్ఎఫ్ విద్యార్థి గ్రామ కమిటీఅధ్యక్షులు:: గజ్జల పవన్ కుమార్ సెల్ 9133257308ఉపాధ్యక్షులు :: నింగోల కిరణ్ కుమార్ సెల్ : 9912309424ప్రధాన కార్యదర్శి :: నల్ల సంపత్ సెల్ : 6301676799ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మండల ఎం ఎస్ పి అధ్యక్షులు ఎర్ర కృష్ణ , మాజీ మండల అధ్యక్షులు తొంట జంగన్న, ఎర్ర నవీన్ కుమార్,తొంట నరసింహ,ఎర్ర చంద్రమోహన్,ఐతవాద రాజు, ఎర్ర రాజేష్., కర్రే నరసింహఎర్ర సురేష్,గజ్జల శ్రీనివాస్.,కుమార్. ఆంజనేయులు. భుజంగం. దావీదు. కుల పెద్దలు మాదిగ విద్యార్థులు పాల్గొట.రాగల్ల ఉపేందర్ మాదిగ( ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)రంగారెడ్డి జిల్లా ఇంచార్జిచెడిపెల్లి రఘువరన్ మాదిగ ( ఎమ్ఎస్ఎఫ్రాష్ట్రకార్యదర్శి)రంగారెడ్డి జిల్లా సి ఓ - ఇంచార్జి





# గంగారాం మండల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన గంగారాం మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు

ప్రజా గొంతుక న్యూస్ గంగారం

మంత్రి దానసరి అనసూర్య సీతక్క గారి ఆదేశాల మేరకు, ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి సూచనల మేరకు... తేది: 18.06.2025 బుధవారం అనగా ఈరోజున గంగారాం మండల జంగాలపల్లి గ్రామంలో ఇటీవల మంజూరు అయిన ఈసం వెంకటమ్మ గారి అలెం లక్ష్మి గారు జోగా కవిత గారు కూరసం కమల గారు ఇంటి నిర్మాణం కోసం ముగ్గులు పోయడం జరిగింది ఈ కార్యక్రమంలో సువర్ణపాక సరోజన జగ్గారావు మాజీ ఎంపీపీ మాజీ జడ్పిటిసి ఈసం రమ సురేష్ జంగాలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు దానసరి విజయ్,మండల అధ్యక్షులు యాత్ మూడీగా విజయ్ దానసరి సారయ్య బోడ భోజ అలాగే గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు.

# ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

టీయూడబ్ల్యూజే( ఐజేయు) మండల అధ్యక్షులు పడమటి దామోదర్ రెడ్డి
వలిగొండ జూన్ 18 ప్రజా గొంతుక ప్రతినిధి





మండల కేంద్రంలో జర్నలిస్టులకు ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు ) మండల అధ్యక్షుడు పనుమటి దామోదర్ రెడ్డి అన్నారు బుధవారం మండల కేంద్రంలోని ఐజేయూ మండల కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం ప్లాట్లు ఇండ్లు మంజూరు చేయాలన్నారు జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ లో వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలు వసూలు చేస్తున్న ఫీజుల్లో 50% రాయితీ ఇవ్వాలని ఆయన కోరారు ఈ సమావేశంలో జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు దూలం శ్రీనివాస్ మండలం ప్రధాన కార్యదర్శి మధుబాబు జిల్లా నాయకులు రాపోలు సుదర్శన్ నాగేల్లి వలి పల్సం మైసయ్య పల్సం బాలరాజ్ గౌడ్ పోలేపాక బిక్షపతి రాగిరు మల్లేశంగౌడ్ ,గొలనుకొండ బాలరాజు, బాలగోని సంతోష్ దంతూరు గోపి, మిర్యాల వెంకటేశం, బాలగోని మధు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మీర్పేట్ ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాల మరియు జూనియర్ కళాశాలను బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సాన్నిహితంగా మాట్లాడిన ఎమ్మెల్యే పిల్లల అభిప్రాయాలు, అవసరాలు తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాలపై ఆసక్తి చూపుతూ, ఉపాధ్యాయులతో కలిసి శిక్షణా విధానాలపై సమీక్ష నిర్వహించారు. పిల్లలతో కలిసి ఓ హర్షాతిరేక వాతావరణాన్ని సృష్టించిన ఎమ్మెల్యే, వారందరికీ స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్శనలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 19 జూన్ 2025

# శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ చొరవతో...

మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ : బోయిని మహేష్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 18 (ప్రజాగొంతుక) :



ఇటీవల కురిసిన భారీ వర్షం కారణంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలలో వరద నీరు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు సహ ఉపాధ్యాయుల గోడును గమనించిన మహేష్ యాదవ్ వెంటనే విషయాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు%ఒ%శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ సహ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనితో పూర్వాపరాలు తెలుసుకున్న వారు సానుకూలంగా స్పందించి వారి లెటర్ హెడ్ ద్వారా రంగారెడ్డి జిల్లా డిఈఓకి సమస్యలను వివరించి పాత పాఠశాలను తొలగించి ఒక్క సాఫ్ట్ వేర్ కంపెనీ వర్షుస కార్పొరేషన్ ద్వారా నూతన భవనం, తరగతి గదులను పునర్నిర్మాణం చేసి అలాగే అప్ గ్రేడింగ్ 10వ తరగతి వరకు పెంచడంతో పేద మధ్య తరగతి ప్రజలకు లబ్ది జరుగుతుందని, డిఈఓ కి లెటర్ ద్వారా వివరించారు. వెంటనే స్పందించి పాఠశాల పునర్నిర్మాణం కోసం విద్యాశాఖ అధికారి పూర్ణచంద్రరావు చేతుల మీదగా ఎన్ఓసి పర్మిషన్ లెటర్ ను బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రమణయ్య, సురేష్ కురుమ, సత్యనారాయణ, కుమార్, శివ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య కు ఆసుపత్రిలో డైట్ కాంట్రాక్ట్...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య కు ఆసుపత్రిలో డైట్ కాంట్రాక్ట్ కేటాయించామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య సభ్యులకు డైట్ కాంట్రాక్ట్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ , సుల్తానాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ , పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో రోగులకు అవసరమైన ఆహారం సరఫరా చేసేందుకు చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య కు డైట్ కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని, ఈ కాంట్రాక్ట్ 2 సంవత్సరాల పాటు ఉంటుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం రోగులకు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను మరింత సమర్ధవంతంగా నిర్వహించాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష- అంగన్వాడీ కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణ ప్రాధాన్యత అంశం

ప్రజా గొంతక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



అంగన్వాడీ కేంద్రాలను మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంక్షేమ శాఖ పని తీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అంగన్ వాడి కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.టాయిలెట్ లేని అంగన్ వాడి కేంద్రాల జాబితా సిద్ధం చేసి వెంటనే టాయిలెట్స్ నిర్మించాలని, అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడీ టీచర్లు, సహాయకుల సరిగ్గా పనిచేస్తే అంగన్వాడి కేంద్రాలకు ఎక్కువమంది పిల్లలు వస్తారని, పిల్లల హాజరు వివరాలను సూపర్వైజర్లు నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు. స్థానిక పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓ లతో సమన్వయం చేసుకుంటూ అంగన్వాడి సెంటర్ లను శుభ్రం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అంగన్వాడి సెంటర్ లో అవసరమైన పౌష్టికాహారం నిల్వలు, త్రాగు నీటి సరఫరా చెక్ చేసుకోవాలని అన్నారు. సూపర్ వైజర్లు ప్రతి రోజూ రెండు అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత పాటించడం యొక్క ప్రాముఖ్యత గురించి సిబ్బందికి అవగాహన కల్పించాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు రాబోయే 6 నెలల కాలంలో అక్షరాలు, సంఖ్యల గుర్తింపు, రాయడం వంటి అంశాలలో పురోగతి రావాలని, పూర్వ ప్రాథమిక విద్య గురించి ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. పిల్లల ఎదుగుదల నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు. బరువు, ఎత్తు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించాలని ఎక్కడ దాచాల్సిన అవసరం లేదని, సరైన రిపోర్ట్ లను అందించాలని అన్నారు.గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు సంబంధిత పౌష్టికాహారం తప్పనిసరిగా అందేలా చూడాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల తల్లిదండ్రులతో ప్రతి నెల పేరెంట్ టీచర్స్ మీటింగ్ పెట్టి బరువు, ఎత్తు ఎంత ఉంది ,ఎటువంటి పౌష్టిక ఆహారం అందిస్తున్నాం, విద్య ఎలా అందుతుంది వాటి అంశాలను వివరించాలని కలెక్టర్ తెలిపారు.నకీ సెంటర్ వద్ద సెప్టిక్ ట్యాంక్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లల రికార్డులు పకడ్బందీగా మెయింటైన్ చేయాలని, అంగన్వాడీ తర్వాత వారు ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా షార్ప్ కిడ్స్ ప్రీజోన్ స్కూల్ ప్రారంభం

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నంది హిల్స్ షార్ప్ కిడ్స్ ప్రీజోన్ స్కూల్ను వివిజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబిత ఇంద్రారెడ్డి సబితాఇంద్రా రెడ్డి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు నిర్మాణానికి బలమైన పునాది వేయాలన్న సంకల్పంతో ఈ స్కూల్ను ఆధునిక పద్ధతుల్లో ప్రారంభించడం హర్షనీయమని ఆమె పేర్కొన్నారు. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగానే ఇలాంటి పాఠశాలలు ఓ సానుకూల మార్పుకు దోహదపడతాయని ఆమె అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంస్థ నిర్వాహకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన వసతులు కల్పిస్తాం : జగదీశ్వర్ గౌడ్, పూజిత గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 18 (ప్రజాగొంతుక) :



హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని శారద నగర్ కాలనీ(గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ) లో డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ తో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి ఎంతగానో సహకరించిన స్థానిక కార్పొరేటర్లను నూతన కార్యవర్గం సభ్యులు సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కాలనీ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ నియోజకవర్గ ఇంచార్జ్ వి పూజిత జగదీశ్వర్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు, కాలనీ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతోందని, తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్,కనకమామిడి నరేంద్ర గౌడ్,కాలనీ అధ్యక్షులు శ్రీనాథ్,కాలనీ సభ్యులు రవి కిరణ్,శ్రీనివాస్,రంగ రావు,వినయ్,శ్రీదేవి,శారద తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లి డివిజన్ నూతన కార్యవర్గ నియామక కార్యక్రమంమరియువికసిత్‌భారత్‌లక్ష్యంపైకార్యశాల

**శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 18 (ప్రజాగొంతుక) :**



మసీద్ బండ కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో లింగంపల్లి డివిజన్ ప్రభారి రామరాజు, కంటెస్టెంట్ కార్పొరేటర్ కర్ర ఎల్లేష్, నియోజకవర్గ కో కన్వీనర్ మణిభూషణ్, డివిజన్ అధ్యక్షులు భీమని కిషోర్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ నూతన కార్యవర్గం ప్రకటన మరియు వికసిత్ భారత్ లక్ష్యం పై కార్యశాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నియమితులైన వారందరికీ నియామక పత్రాలు అందజేత వికసిత్ భారత్ లక్ష్యం పై దిశానిర్దేశం చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జ్ రవికుమార్ యాదవ్, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మన దేశంలో అధికారాన్ని చేపట్టి 11 ఏళ్ల సుపరిపాలన పూర్తైన నేపథ్యంలో ప్రతి బూత్ లోనీ కార్యకర్తలు పర్యటించి మన మోదీ గారి నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు, అలాగే రెండురోజుల్లో రాబోయే యోగా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రతి డివిజన్, ప్రతి బూత్ లో నిర్వహించాలన్నారు, రాబోయే రోజుల్లో జరగబోయే జీహెచ్ఎంసి గారి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు గాని ఏ ఎన్నిక జరిగిన గెలుపే లక్ష్యంగా పనిచేసి భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలని కోరారు, పదవులు పొందిన ప్రతి ఒక్కరూ కాలనీ సమస్యలపై, ప్రజా సమస్యలపై అధికార పార్టీని ఎప్పటికప్పుడు అభివృద్ధి విషయంలో నిలదీస్తూ, అందరూ సమిష్టిగా కలిసికట్టుగా పనిచేయాలన్నారు, డివిజన్ కు సంబంధించిన కమిటీలను, శక్తి కేంద్ర ఇన్చార్జిలను నియమించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు, ఈరోజు డివిజన్ లో పదవులు చేపట్టిన ఉపాధ్యక్షులు కౌసల్య, అరుణ్ యాదవ్, రాజేష్, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు అఖిల్, సురేష్, కార్యదర్శులు స్వాతి, లక్ష్మణ్, ఎల్లేష్,సిద్ధు, కోశాధికారి సంజీవ్ రెడ్డి గారికి మరియు బాధ్యతలు చేపట్టిన డివిజన్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు రాజుశెట్టి, సీనియర్ నాయకులు రమేష్, సోమయ్య యాదవ్, నరసింహా,శాంతిభూషణ్ రెడ్డి, మారం వెంకట్, భరత్, ప్రభాకర్, విజయ లక్ష్మీ, మఖన్ సింగ్, జ్యోతి,అజయ్, సతీష్, నాగరాజు మరియు డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రైతు భరోసాతో రైతుల హర్షం..

దేశానికి వెన్నముఖ రైతు.రైతు శ్రేయస్సు కోరుకునేది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.వానాకాలం పంటలకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా అందించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు. మండల ఎస్సి.సెల్ అధ్యక్షులు నాగని ఆంజనేయులు.

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీమండల ఎస్సి.సెల్ అధ్యక్షులు నాగని ఆంజనేయులు పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా అన్నారు.వానకాలం పంట రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అనతి కాలంలో రైతు భరోసా రైతులకు 1ఎకరాకు 6000 చొప్పున రైతుల ఖాతాలో 4 ఎకరాలలోపు రైతు ఖాతాలో పెట్టుబడి సహాయంగా ఆర్థిక సహాయాన్ని అందజేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి,మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి లకు కుల్కచర్ల కాంగ్రెస్ మండల శాఖ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నాటి నుంచి నేటివవరకు ఎంతో మేలు చేసిన ప్రభుత్వంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు శ్రేయస్సు కోరుకునేదని కొనియాడారు.ఎంతో సమన్వయంగా గత బారసా ప్రభుత్వంలో చేయలేని విధంగా ఈ ప్రభుత్వంలో ఎంతో మేలు ప్రజలకు జరుగుతుందని అన్నారు.రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే దక్కిందని కొనియాడారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ప్రజా ప్రభుత్వానికి వారధిగా ఉంటాం..

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 18 (ప్రజాగొంతుక)



: హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోనిసాయి నగర్ బస్తీ, గేజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ, హేమ దుర్గ టవర్స్, జనప్రియ అపార్ట్మెంట్స్ మరియు డాల్ఫిన్ టవర్స్ నందు ఏఈ ప్రతాప్, హెచ్ఎండబ్ల్యు ఎస్ఎస్బి మేనేజర్ హరి ఇతర అధికారులు, స్థానిక కార్పొరేటర్ పూజిత గౌడ్ తో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ కలిసి బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, బస్తీలో నూతనంగా చేపటాల్సిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతోందని, తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్,కనకమామిడి నరేంద్ర గౌడ్,సుదర్శన్,సంజు సాగర్,ముజీబ్, కామోజీ,లాలూ పటేల్,హమీద్, కాసిం,కృష్ణ,పాషా,మల్లేష్,సంతోష్,విల్సన్,శివప్ప తదితరులు పాల్గొన్నారు.



# ఏడుపాయల దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్సీ

ప్రజాగొంతుక (పాపన్నపేట జూన్ 18)

ఎమ్మెల్సీఅంజి రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది, వీరికి ఆలయ అర్చకులు పార్థివ శర్మ రాజశేఖర్ శర్మ నాగరాజ్ శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు, అనంతరం బిజెపి ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్, వడ్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి ఇరుకుల్ల వీరేశం

ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రోటోకాల్ పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు ఏ పార్టీతో ఉన్నారు అనే అంశంతో సంబంధం లేకుండా నిబంధనల ప్రకారం ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమానికి తప్పనిసరిగా వారిని ఆహ్వానించాలని అన్నారు. జిల్లాలో ప్రతి శాఖ పరిధిలో చేసిన వివిధ ప్రభుత్వ కార్యక్రమాలకు గత సంవత్సర కాలంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులను ఆహ్వానించిన ఆధారాలను (ఫోన్ రికార్డింగ్, స్క్రీన్ షాట్ , వాట్సప్ మెసేజ్ స్క్రీన్ షాట్, ఆహ్వాన పత్రిక ...) మొదలైనవి జూన్ 21 మధ్యాహ్నం 3 గంటల వరకు కలెక్టరేట్ హెచ్ విభాగానికి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు అమలు చేసే ప్రోటోకాల్ రూపొందించే అంశంలో తప్పనిసరిగా అదనపు కలెక్టర్ సంతకం ఉండాలని అన్నారు. పెండింగ్ కోర్టు కేసులు, సమాచార హక్కు చట్టం దరఖాస్తుల వివరాలను కూడా అందించాలని కలెక్టర్ అన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగుల మెడికల్ రియంబర్స్మెంట్ ఫైల్స్ పెండింగ్ పెట్టవద్దని ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని అన్నారు. కలెక్టరేట్ విధులకు సిబ్బంది సమయపాలన పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.












# స్వశక్తి మహిళా సంఘాల గ్రేడింగ్ పకడ్బందిగా అందించాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

స్వశక్తి మహిళా సంఘాల పని తీరు ఆధారంగా గ్రేడింగ్ పకడ్బందిగా అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సెర్ప్ కార్యకలాపాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,, స్వశక్తి మహిళా సంఘాలకు నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు బ్యాంక్ లింకేజ్ రుణాలను డిసెంబర్ నాటికి పంపిణీ చేయాలని అన్నారు. పెద్దపల్లి ఎన్.పి.ఏ లను సున్నా చేసేందుకు కృషి చేయాలని అన్నారు. మహిళా సంఘాలకు పక్కా నిబంధనల ప్రకారం గ్రేడింగ్ విధానం అమలు చేయాలని అన్నారు. గ్రేడింగ్ ను ర్యాండం గా క్రాస్ చెక్ చేయాలని, నిబంధనలో ప్రకారం గ్రేడింగ్ అందుతుందో లేదో పరిశీలించాలని అన్నారు. మహిళా సంఘాల సమావేశం, మినెట్స్ కాపీలను రేపటి వరకు పంపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సెర్ప్ లో సిసి పై చాలా ఫిర్యాదులు వస్తున్నాయని, వెంటనే సమావేశం నిర్వహించి పని తీరు సరి చేసుకునేలా చూడాలని లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. స్త్రీ నిధి రుణాల రికవరీ పై దృష్టి సారించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టు పెండింగ్ పనులు జూన్ 20 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలకు కుట్టు కూలీ చెల్లింపులు ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని ప్రతి మహిళకు చేరేలా చూడాలని అన్నారు. ఏక రూప దుస్తులలో నెల రోజుల వరకు ఎటువంటి సమస్య వచ్చినా మళ్ళీ మహిళా సంఘాలతోనే కుట్టిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేత

ప్రజా గొంతుక న్యూస్, (జూన్18) సూర్యాపేట:






జిల్లా కేంద్రంలోని విద్యా సంస్థలలో జరుగుతున్న అవకతవకలపై సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ని యూత్ కాంగ్రెస్ సూర్యాపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు రాజబోయిన శ్రీకాంత్, ఎన్ ఎస్ యు ఐ టౌన్ ప్రెసిడెంట్ చింత నవీన్ ల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గంలో ఉన్న అన్ని రకాల విద్యాసంస్థల్లో పలు రకాల అవకతవకలను గుర్తించి అధికారుల విద్యార్థుల తల్లిదండ్రుల దృష్టికి తీసుకువెళ్లి గుర్తించిన సమస్యలపై తగు చర్యలు తీసుకునే విధంగా ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ సంయుక్తంగా పోరాడుతామని తెలిపారు. విద్యాసంస్థలు పట్టణంలో ముఖ్యంగా అనుమతులు లేని స్కూల్ భవనాలు ఫిట్నెస్ లేని బస్సులు వాటి డ్రైవర్ లు కెపాసిటీని మించి విద్యార్థులను బస్సులో కుక్కి ప్రమాదాలకు కారణం అవుతున్నాయని, అనుమతులు లేని హాస్టల్లో అధికారులు కనుసనల్లో కొందరు నడుపుతూ విద్యా వ్యాపారాన్ని చేస్తూ పాఠశాలలకు సరైన గ్రామంలో లేవు అలాగే ప్రైవేట్ స్కూల్లో విద్యార్థుల పాఠ్యపుస్తకాలు ప్రభుత్వ సిలబస్ లేని పుస్తకాలు బలవంతంగా అమ్ముతూ అదనపు ఆదాయాన్ని అవినీతి అధికారులు కనుసన్నల్లో నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులను, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. విద్యార్థుల యూనిఫామ్స్ పుస్తకాలతో పాటు అమ్ముతున్నారు ఈ రెండిటిని ప్రవేట్ స్కూల్లో అమ్మకూడదు అనే నిబంధన కూడా ఉన్నది ఇలాంటి అవకతవకలపై ఉన్నత అధికారులు ఎవరు దృష్టి సారించకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా ఉండి కమిషన్లు దండుకుంటూ విద్యాసంస్థల సామాన్య తల్లిదండ్రులను ఆర్థిక నష్టాలు కలిగిస్తున్నారని వాపోయారు. పాఠశాలలో ఫైర్ సేఫ్టీ పాటించకుండా నిబంధనలను తుంగలో తొక్కుతూ ముఖ్యంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ అది కూడా 50% ఫీజును ముందే వసూలు చేస్తూ స్పెషల్ ఫీజులు అంటూ దౌర్జన్యం చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చి సామాన్యుడి నడ్డి విరుస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వాలు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందించే ప్రణాళికలను ప్రైవేట్ స్కూలు యాజమాన్యాలకు పకడ్బందీగా నిర్బంధంగా అమలు చేయాలి అలాగే సమాజంలో ప్రతి పౌరుడు విద్యావ్యవస్థలో ఉన్న అవినీతిని అవకతవకలపై స్పందించి సమాజం పైన బాధ్యతాయుతంగా ఉండాలని కోరారు. ఎన్ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాఠశాలల కళాశాలలో ఉన్న అవినీతి అవకతవకులపై నియోజకవర్గం ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించి విద్య వ్యవస్థలో మార్పులకు రాష్ట్రస్థాయిలో ఫ్రంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కార్యచరణ ప్రకటించామని యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజబోయిన శ్రీకాంత్ ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు చింత నవీన్ ఆధ్వర్యంలో పలు రకాల విద్య వ్యవస్థలపై కలెక్టర్ కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కప్పల మహేష్ గౌడ్, ప్రసాద్ గౌడ్, నజీమ్, వేణు, శ్రవణ్, సంతు, రఫీ, సాగర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 19 జూన్ 2025



# భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

తహసీల్దార్ మనోహర్,డీసీసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ భూభారతి చట్టం ద్వారా ధరణి స్థానంలో భూభారతి చట్టం ఏప్రిల్ 14వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకురావడం జరిగిందని స్థానిక తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి, డీసీసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి,సొసైటీ చైర్మన్ మొగులయ్య,మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ భూభారతి చట్టం ద్వారా పకడ్బందీగా భూహక్కుల సవరణకు కూడా అవకాశం కల్పిస్తుందని తెలిపారు.రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే నిర్వహిస్తారని అన్నారు.భూమి హద్దుల విషయంలో ఎలాంటి విభేదాలు రాకుండా ఉంటాయని తెలిపారు.పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం చూపేందుకు ఈ కొత్త చట్టం ద్వారా అవకాశం కల్పిస్తుందని సూచించారు.అదేవిధంగా వారసత్వంగా వచ్చిన భూములను మ్యూటేషన్ చేసే ముందు నిర్ణీతకాలంలో విచారణ ఉంటుంద అన్నారు.కుటుంబ సభ్యుల అంగీకార పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.గ్రామ ప్రజలందరు భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు ఏమైనా ఉంటే స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పరిష్కరించుకోవాడానికి అవకాశం ఉంది కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చంద్ర భూపాల్ రావు,రవి నాయక్, జిల్లెల్ల చంద్రయ్య,ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

పెద్దపల్లి జిల్లాలో రైతుల భరోసా పెట్టుబడి సాయం అందించుటకు వానాకాలం 2025- 26 సంవత్సరంనకు గాను మొదటి రెండు రోజులలో నిన్నటి అనగా మంగళవారం నాటికి జిల్లాలో 1,01,397 మంది రైతులకు 54,70,63,881 రూపాయలు రైతుల ఖాతాల్లో జమ కాగా నేడు అనగా బుధవారం 21,119 మంది రైతుల ఖాతాల్లో రూపాయలు 31,23,37,920 జమ అయి నేటి వరకు జిల్లాలో మొత్తము 1,22,516 మంది రైతులకు ఖాతాలో రూపాయలు 85,94,01,801 జమ అయినట్లు జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి తెలియజేసినారు.

మండలాల వారిగా రైతు ఖాతాలలో జమ అయిన నిధులు.

| క్రమ సంఖ్య | మండలం | రైతుల సంఖ్య | రూపాయలు |
|---|---|---|---|
| 01 | కమాన్పూర్ | 4688 | 31679164 |
| 02 | మంథని | 12016 | 92043408 |
| 03 | మంథని ముత్తారం | 6416 | 51622052 |
| 04 | రామగిరి | 4817 | 35646250 |
| 05 | ఎలిగేడు | 5982 | 41053524 |
| 06 | జూలపల్లి | 8526 | 57112773 |
| 07 | ఓదెల | 11119 | 82429519 |
| 08 | పెద్దపల్లి | 17461 | 118486340 |
| 09 | శ్రీరాంపూర్ | 10812 | 84045947 |
| 10 | సుల్తానాబాద్ | 13174 | 87366114 |
| 11 | అంతర్గాం | 4770 | 32487052 |
| 12 | ధర్మారం | 14770 | 94522267 |
| 13 | పాలకుర్తి | 6362 | 41908842 |
| 14 | రామగుండం | 1603 | 8998549 |
| మొత్తం | | 122516 | 859401801 |

తెలిపారు.

# ఎడ్యుకేషన్ డైరెక్టర్ ని కలిసిన

## టిఎస్ఎస్ఓ రాష్ట్ర నాయకుడు రమేష్ గౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్ లింగయ్య ని కలిసినటువంటి తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం (టిఎస్ఎస్ఓ)రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట రమేష్ గౌడ్ తెలంగాణలో ప్రవేట్ విద్యను వ్యాపారంగా చేస్తున్నటువంటి కార్పొరేట్ విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని . మరియు విద్యా హక్కు చట్ట ప్రకారం పాఠశాలల ముందు ఉన్నటువంటి టెక్నో టాలెంట్ గ్రామర్ వీటిని వెంటనే తొలగించాలని విద్యాహక్కు చట్టం సెక్షన్ 17 ప్రకారం బాలలను శారీరకంగా మానసికంగా ఇబ్బంది పెట్టకూడదని చెబుతున్న ఆదివారం స్కూలు నడుపుతున్న మండల ఎంఈఓ మరియు డీఈఓ గార్లకు చెప్పిన లాభం లేకపోయింది .పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రి మేరకు విద్యార్థి సంఘం అనేకసార్లు రెడ్ హ్యాండెడ్ గా ఎంఈఓ లకు బుక్స్ అమ్ముతున్నటువంటి స్థలం చూపించడం జరిగింది . తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి డీఈఓ గార్లకు కూడా అనేకమార్లు విన్నవించుకోవడం కూడా జరిగింది చూసి చూడనట్లు వివరిస్తున్నటువంటి పరిస్థితిమధ్యతరగతి కుటుంబాల యొక్క ఆశలను ఆసరాగా చేసుకుని లక్షల రూపాయల దోపిడీ చేస్తున్నటువంటి ప్రైవేట్ వ్యవస్థను కట్టడి చేయాల్సిందిగా మరియుహైదరాబాద్ జిల్లా రంగారెడ్డి వనపర్తి మహబూబ్నగర్ నాగర్ కర్నూల్ జిల్లాలో ఈ యొక్క విద్యాసంస్థలు చట్టానికి విరుద్ధంగా అక్రమంగా మధ్యతరగతి కుటుంబాల నుంచి లక్షల రూపాయలను స్పెషల్ క్లాస్ లని దోచుకున్నటువంటి పరిస్థితి తమరు ఇప్పటికైనా మధ్యతరగతి కుటుంబాల యొక్క పిల్లల మీద దయ ఉంచి డీఈఓ గార్లకు చాలా స్పష్టమైనటువంటి ప్రైవేట్ స్కూళ్ల పట్ల ఆదేశాలు ఇవ్వగలరని తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ కోరుతుంది యాదగిరి లక్ష్మణ్

# వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ సంగీత ను కలిసిన

## ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ఉద్యోగులు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



నేషనల్ హెల్త్ మిషన్(ఎన్ హెచ్ ఎం) పనిచేయుచున్న దాదాపు 17వేల మంది కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగుల యొక్క బేసిక్ వేతనాన్ని ఇవ్వాలని తెలంగాణ ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిన్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు జీతాలు ప్రతి నెల ఒకటవ తేదీన చెల్లించాలని ఎన్ హెచ్ ఎం డైరెక్టర్ సంగీత మేడంను యూనియన్ రాష్ట్ర నాయకులు కోరారు.నూతనంగా వచ్చిన కమిషనర్ సంగీతను అభినందిస్తూ నేడు పుష్ప గుచ్ఛం అందజేయడం జరిగింది.జాతీయ ఆరోగ్య మిషన్ డైరెక్టర్ ను కలిసి ఉద్యోగుల సమస్యలపై రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ...510 జీవోలో నష్టం జరిగిన 4000 మంది ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగులకు కొత్త జీవో రిలీజ్ చేసేందుకు కొంచెం సమయం పడుతుంది అని కమిషనర్ హామీ ఇవ్వడం జరిగింది.గత ప్రభుత్వం పి.ఆర్.సి సందర్భంగా రావలసిన ఏడు నెలల పి.ఆర్.సీ బకాయలు వెంటనే చెల్లించాలని,ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ క్యాడర్ ఫిక్సేషన్ చేయాలని,మహిళ ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు 180 రోజులు ఇవ్వాలని వినతివత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ (ఏఐటీయూసీ)రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సారంగుల బాలసుబ్రమణ్యం,ఫిజియోథెరపిస్ట్ జైశీల,ఆయుష్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# 80 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిబోయే హై లెవల్ వంతెన శంకుస్థాపన..

- నిర్దేశిత గడువు లోగా హై లెవెల్ వంతెన నిర్మాణం పనులు పూర్తి చేయాలి
- అప్రోచ్ రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు వరకు ఏడు కోట్ల రూపాయలతో నూతనంగా రోడ్డు వేసేందుకు ప్రణాళికలు- మానేరు నది వద్ద ఎట్టి పరిస్థితుల్లో ఇసుక తీయవద్దు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం





ఓదెల మండలంలోని రూపు నారాయణపేట గ్రామంలోని మానేరు వాగుపై హై లెవల్ వంతెన కొరకు 2024 డిసెంబర్ 4 తేదీన పెద్దపల్లి నియోజకవర్గానికి యువ వికాసం నిరుద్యోగ విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి రూ. 80 కోట్ల రూపాయల నిధులతో జీవో విడుదల చేసిన నేపథ్యంలో తన పట్టుదలతో టెండర్ పూర్తి చేసుకున్న హై లెవల్ వంతెన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో మరియు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ..ఓదెల మండల ప్రజల చిరకాల ఆకాంక్ష రూపు నారాయణపేట వద్ద మానేరు నది పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం ప్రారంభించనుందని అన్నారు. 40 గ్రామాల ప్రజలకు ఈ వంతెన చాలా ఉపయోగ పడుతుందని, వరంగల్ వెళ్లేందుకు 20 కిలో మీటర్ల దూరం తగ్గిపోతుందని, అత్యంత ప్రాధాన్యత అంశంగా ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని పరిగణించాలని అన్నారు. ప్రజలకు లాభం జరుగుతుందో ఆలోచించి కలెక్టర్ అద్భుతం గా పని చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఓదెల ప్రాంతం చివరి ఆయకట్టు ప్రాంతమని, సాగు నీరు అందదని అన్నారు. ఇసుక రీచ్ లో నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఇసుక తీసెందుకు అనుమతించవద్దని అన్నారు. రూపు నారాయణపేట రీచ్ తప్ప గతంలో మిగిలిన అన్ని రీచ్ లలో ఇసుక తీశారని, ఇసుక తీసిన చోట పొలాలు ఎండి పోయాయని మా దగ్గర ఎండి పోలేదని అన్నారు. ప్రజలలో చైతన్యం రావాలని, మన ప్రాంతం సాగునీరు త్రాగు నీటికి ఇబ్బందే లేకుండా ఉండాలంటే ఇసుక తీసుకుని వెళ్ళవద్దని అన్నారు. సన్న వడ్లకు వానాకాలంలో 1100 కోట్ల బోనస్ వేస్తే ఒక పెద్దపల్లి నియోజకవర్గానికి మాత్రమే 60 కోట్ల బోనస్ ప్రభుత్వం చెల్లించిందని, యాసంగి లో మరో 31 కోట్ల రూపాయలు త్వరలో జమ అవుతాయని అన్నారు. గతంలో దసరా వరకు వడ్ల పైసలు జమ కాకపోయేవని, నేడు 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. ఎన్నిక సమయంలో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఓదెల మండలంలోని రూపునారాయణపేట పోత్కపల్లి గ్రామంలో రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందజేసి ముగ్గులు పోసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, జిల్లా గ్రంధాలయం చెర్మన్ అంతటి అనయ్య గౌడ్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,ప్రభుత్వ అధికారులు, రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు, స్థానిక తహసీల్దార్, ఎంపీడీవోలు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, ఈర్ల స్వారపా, మినుపల ప్రకాష్ రావు,సింగిల్ విండో చైర్మన్లు,అల్లా సుమన్ రెడ్డి, రామిడి తిరుపతి రెడ్డి, గొప్పగాని సారయ్య గౌడ్, చిలుక సతీష్, సైరి మహేందర్, అబ్బయ్య గౌడ్, శ్రీగిరి శ్రీనివాస్, స్వద్మవ్రత, దణ్ణయక దామీదర్ రావు %ష్ట్ర%డైరెక్టర్లు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## రామచంద్రనాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

ప్రజా గొంతుక న్యూస్, (జూన్18) సూర్యాపేట:

తెలంగాణ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా ఇటీవల ఎన్నికైన డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ ని సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుధవారం కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు ఈగ దయాకర్ గుప్తా, గోపారపు రాజు, గుండా వెంకన్న తదితరులు ఉన్నారు.

## శ్రీరామ కాలనీ జేఏసీ చైర్మన్‌గా కపిల్ గౌడ్ (వివేకానంద గౌడ్) ఎంపిక

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన జలపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీరామ కాలనీలో జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఏర్పాటు చేయబడింది.ఈ కమిటీలో చైర్మన్‌గా మాజీ ఎంపీటీసీ కపిల్ గౌడ్ (వివేకానంద గౌడ్)ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కపిల్ గౌడ్ మాట్లాడుతూ:-శ్రీరామ కాలనీ ఏర్పడిన నాలుగు దశాబ్దాలు గడిచినా ఇప్పటికీ అభివృద్ధి పరంగా అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. కాలనీలో మౌలిక సదుపాయాల పునరుద్ధరణ, డ్రైనేజ్,రోడ్లు,లైటింగ్ వంటి అంశాల్లో పురోగతి సాధించేందుకు ఈ జేఏసీ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.జూన్ 21 శనివారం రోజున కమిటీ సభ్యుల ఎంపిక జరగనున్నట్లు పేర్కొన్నారు.కాలనీ అభివృద్ధి కోసం ప్రతి నివాసదారుడి భాగస్వామ్యంతో పని చేస్తామని,ఎక్స్ ఆర్మీ వాసు బాబు సూచనలతో అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజలకు ఉపయుక్తమైన కార్యక్రమాలు చేపడతామని చైర్మన్ కపిల్ గౌడ్ తెలిపారు.




## ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలి

అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఎం.డి. షర్ఫొద్దిన్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-

బిజినపల్లి మండలంలోని ఖానాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల, జడ్పీ హైస్కూల్ పాలెం ఉపాధ్యాయుల బోధనను అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఎం.డి. షర్ఫొద్దిన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో ప్రతి రోజు పాఠశాలకు హాజరుకావాలని సూచించారు. ఉపాధ్యాయులు తమ టీచింగ్ డైరీలో ప్రతి రోజూ విద్యార్థులలో అభివృద్ధి చేయవలసిన అభ్యసనా నైపుణ్యాలను నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పరస్పర సహకారంతో పాఠశాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి వాటిని అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధే ఉపాధ్యాయుల ప్రధాన లక్ష్యమవలసిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి, ఉపాధ్యాయ బృందం, సీఆర్పీ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజుకు శబరిమలై అయ్యప్ప స్వామి జ్ఞాపికప్రదానం

ప్రజాగొంతుక /హైదరాబాద్ /జూన్/ 18

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు బీఆర్ఎస్ నాయకులు పుస్తె శ్రీకాంత్ శబరిమలై అయ్యప్ప స్వామి జ్ఞాపికను ప్రదానం చేశారు.హైదరాబాద్ పాతబస్తీకి చెందిన శ్రీమణికంఠ పాదయాత్ర బృందం ఇటీవల శబరిమలై వెళ్లి రావడం జరిగింది.హైదరాబాద్ నుంచి శబరిమలై పాదయాత్రగా వెళ్లిన ఈ బృందంలో 100మంది భక్తులు పాల్గొన్నారు.వీరి యాత్రకు ఎంపీ రవిచంద్ర సహాయ సహకారాలు అందించిన నేపథ్యంలో శ్రీమణికంఠ పాదయాత్ర బృందానికి చెందిన ప్రముఖులు, బీఆర్ఎస్ నాయకులు పుస్తె శ్రీకాంత్,పవన్ రెడ్డి,విష్ణు గౌడ్ తదితరులు బుధవారం ఎంపీ రవిచంద్రను కలిసి జ్ఞాపికను అందజేసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## తప్పు చేసిన పోలీసు అధికారులను తప్పించాలి- ఎర్రబెల్లి ప్రదీప్ రావు....

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదె నవీన్)



:ఓ సిటీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంప్ కార్యాలయం ఏ పదవి లేకున్నా మంత్రి భర్త హెూదాలో కొండా మురళీధర్ రావుకు ఏసీపీతో సహా పోలీసులు రక్షణ వలయంగా సేవలు అందించడానికి బిజెపి రాష్ట్ర పార్టీ కమిటీ సభ్యుడు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఖండించారు.ఇటీవల మురళీధర్ రావు వరంగల్ లో పలు అధికారిక కార్యక్రమాలతో పాటు వివాహ విందులు,వినోదాలకు వెళ్ళినప్పుడు వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ తో పాటు మిల్స్ కాలనీ,ఇంతేజార్ గంజ్ మట్టేవాడ సీఐ లతోపాటు ఎస్సైలు పోలీస్ సిబ్బంది ఎస్కార్టు వెళ్లడాన్ని తప్పుపట్టారు.పోలీసుల పొరపాటును గుర్తించి వరంగల్ సి పి సన్ ప్రీత్ సింగ్ ఏసీపీ నందిరాం నాయక్ తోపాటు పోలీసులకు షోకాజ్ నోటీస్ ఇవ్వడాన్ని స్వాగతించారు షోకాజ్ నోటీస్ తో సరిపుచ్చుకుండా తప్పు చేసిన వారిని విధుల నుంచి తప్పించాలని. ఏసీపీ నందిరాం నాయక్ తోపాటు బాధ్యులందరినీ తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు కానిపక్షంలో బీజేపీ పార్టీ పక్షాన ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు.. ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయం వరంగల్ తూర్పు నియోజకవర్గం.

## రాపర్తి మల్సూరు కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

ప్రజా గొంతుక న్యూస్, (జూన్18) సూర్యాపేట:

సూర్యాపేట పట్టణంలోని తాళ్ల గడ్డ కు చెందిన రాపర్తి మల్సూర్ ఇటీవల గుండెపోటుతో మరణించారు. దీంతో వారి కుమారుడైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, రాపర్తి రమేష్ గౌడ్ లను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి బుధవారం పరామర్శించి మాట్లాడారు. రాపర్తి మల్సూర్ గౌడ్ అకాల మరణం బాధాకరమన్నారు. కుటుంబ సభ్యులను శోకసముద్రంలో నెట్టి వేసింది అన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.ఆమె వెంట సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ఉన్నారు.



## వార్షిక తనిఖీ లలో భాగంగా పెద్దపల్లి పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్ తనిఖీ.

ప్రో-యాక్టివ్ పోలీసింగ్ ను పటిష్టంగా అమలు చేయాలి: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం





ప్రో-యాక్టివ్ పోలీసింగ్ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగక ముందే అడ్డుకట్ట వేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం పెద్దపల్లి జోన్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛ లను అందజేసి స్వాగతం పలికారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..పోలీస్ స్టేషన్లలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. తరచుగా నేరాలకు పాల్పడే వారి నేరచరిత్ర ఆధారంగా రౌడీషీట్, సస్పెక్ట్ షీట్లతో పాటు పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రో-యాక్టివ్ పోలీసింగ్ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగక ముందే అడ్డుకట్ట వేయాలని సూచించారు. రాత్రి వేళల్లో వాహనతనిఖీలు ముమ్మరం చేయాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, హాట్ స్పాట్లను గుర్తించి ఇతర ప్రభుత్వ శాఖ ల అధికారుల తో కలసి రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని సీపీ సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు నీజాయితీ తో పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. అలాగే పెద్దపల్లి సీఐ ఆఫీస్ తనిఖీ లో భాగంగా అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నేరా పరిశోధన దర్యాప్తు లో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని, నేరాలు నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.ఈ తనిఖీల్లో ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎస్.ఐ లక్ష్మణ్ రావు తో పాటు, సిసి హరీష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇథనాల్ బాధిత రైతులకు బేడీలతో అల్లంపూర్ కోర్టుకు...

అఖిలపక్షం - ఆ రైతులను హాజరు పరచడం సిగ్గుచేటు అన్నారు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 18 (ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద దన్వాడ గ్రామంలో నిర్మిస్తున్న ఇత్తనాలు ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఈనెల నాలుగవ తేదీన ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేసిన విషయము లో అరెస్టు చేయబడిన 12 మంది రైతులను 14 రోజుల రిమాండ్ తర్వాత ఈరోజు అల్లంపూర్ రెండవ క్లాసు మెజిస్ట్రేట్ ముందర హాజరు పరిచారు హాజరు పరిచే ముందు రైతులను బేడీలు వేసి హాజరు పరచడం కలకలం రేగింది ఈ ఈ దారుణాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజాసంఘాల నాయకులు అఖిలపక్ష కమిటీ నాయకులు ఈరోజు గద్వాలలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు రైతులకు గతంలో లగచర్లలో బేడీలు వేసిన విషయాన్ని హైకోర్టు తీవ్రంగా మందలించింది అయినా పోలీసుల తీరు మారకపోవడం దారుణం తీవ్రమైన నేరాలు చేసిన వారికి వేసిన విధంగా బేడీలు వేయడం సరైనది కాదన్నారు నడిగడ్డలో పోలీసు రాజ్యం ఏలుతున్నదా అనే విధంగా బాధిత గ్రామాలను సందర్శించకుండగా గత వారం రోజుల క్రితం అఖిలపక్ష కమిటీ నాయకులను అరెస్టు చేసి అడ్డుకున్నారు ఈరోజు రాష్ట్ర పౌర హక్కుల సంఘం నేతలు బాధిత గ్రామాలను సందర్శించడానికి వెళుతున్న సందర్భంగా వారిని ఎర్రవల్లిలో అరెస్టు చేసి ఇటిక్యాల పోలీస్ స్టేషన్లో ఉంచడం జరిగింది జోగులాంబ గద్వాల జిల్లాలో ఆందోళన చెందుతున్న బాధిత గ్రామాల్ని ఎవరు సందర్శించకుండగా నిరోధించడం అప్రజాస్వామికం ఈరకంగా పోలీసులు బాధిత గ్రామాల వైపు ఏ పార్టీ ఏ సంఘం ఎవరు పోకుండా చూడటంలోని ఆంతర్యం ఏమిటో అర్థం కాదు అంటే ప్రజా వ్యతిరేకంగా నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీని నిర్మించడానికి మళ్లీ పూనుకుంటే ఎవరు ఎదురు చెప్పరాదనే ఉద్దేశంతో భయభ్రాంతులకు గురి చేయడం ద్వారా ఇత్తనాలు యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్నారు. ఈరోజు పోలీసులు ప్రభుత్వ యంత్రాంగము ఎవరి వైపు ఉంది ఎవరి వైపు నుండి ఈ రకమైన నిర్బంధాన్ని కొనసాగిస్తుందో ప్రజలకు తెలపాలి జోగులాంబ గద్వాల జిల్లాలో పోలీసు రాజ్యం నడుస్తున్నదా అనే తీరుగా ఉంది కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో లగచర్లలో బేడీలు వేసినట్టే ఇక్కడ ఇత్తనాలు బాధిత రైతులకు బేడీలు వేయటానికి ఖండిస్తూ మరోసారి ఈ రకమైన ఉదంతాలకు చోటు లేకుండా ప్రజాస్వామికంగా వ్యవహరించాలని ఆ దిశగా ప్రభుత్వము నడుచుకోవాలని జోగులాంబ గద్వాల జిల్లా అఖిలపక్ష కమిటీ ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు ఇకనైనా ఇటువంటి పద్ధతులను మానుకోవాలని సూచిస్తున్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు సీనియర్ సిటిజన్ ఫోరం నాయకులు మోహన్రావు టీపీఎఫ్ రాష్ట్ర నాయకులు శంకర్ ప్రభాకర్ సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు టిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ బహుజన రాజ్యసమితి నాయకులు వాల్మీకి వినోద్ కుమార్ టిఆర్ఎస్ నాయకులు టవర్ మబ్బుల్ పౌర హక్కుల సంఘం నాయకులు మహేష్ సామాజిక సంఘాల నాయకులు సాధతుల్లా కృష్ణ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 19 జూన్ 2025



# అచ్చంపేటలో ప్రైవేటు పాఠశాలల పై బీజేపీవినతిపత్రం

అధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్లిన బీజేపీ నేతలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అచ్చంపేట పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల వసూలు, మౌలిక సదుపాయాలలేమిపై బీజేపీ అచ్చంపేట పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆర్డీఓ, ఎంఈఓలకు వినతిపత్రం సమర్పించారు. విద్యార్థులకు కనీస అవసరాలైన మైదానం, తాగునీరు, మరుగుదొడ్డి లాంటి వసతులు లేకుండా కార్పొరేట్ స్కూల్స్ పేరిట అధిక ఫీజులు వసూలు చేస్తుండటం తల్లిదండ్రుల్లో ఆందోళనకు కారణమవుతుందని నాయకులు తెలిపారు. కొన్ని పాఠశాలల్లో అర్హతలేనటువంటి సిబ్బందితో బోధన జరుపుతూ విద్యా నాణ్యతను దెబ్బతీస్తుండడమే కాకుండా, పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్‌ను అమ్ముతూ వ్యాపార కేంద్రాలుగా మార్చుతున్నారంటూ ఆరోపణలు చేశారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ విషయంపై తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి తల్లిదండ్రుల ఆందోళనలకు నివారణ కలిగించేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని అందజేసిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంగ్య నాయక్, మండల కార్యదర్శి బాలాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, పట్టణ అధ్యక్షుడు గండు శ్రీనివాస్ గౌడ్, రంగినేని రవీందర్, కృష్ణంరాజు, రాము యాదవ్, రాజు, శంకర్ గౌడ్, అనిల్, గోలి రాజు, గణేష్, శ్రీనివాసులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మానేరు వాగు పై హై లెవెల్ వంతెన నిర్మాణానికి

## స్థానిక ఎమ్మెల్యే తో కలిసి శంకుస్థాపన చేసిన జిల్లా కలెక్టర్

ఓదెల మండలం లోని రూపు నారాయణపేట గ్రామం వద్ద మానేరు వాగు పై 80 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన



హై లెవెల్ వంతెన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మానేరు వాగు పై హై లెవెల్ వంతెన 80 కోట్లతో ప్రభుత్వం చేపట్టి పనులు ప్రారంభించిన సందర్భంగా స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వంతెన ప్రాముఖ్యత దృష్ట్యా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ గుత్తేదారులకు సూచించారు. వంతెన నిర్మాణ పనులను సంబంధిత ఈఈ రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, నిర్దేశిత గడువు లోగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. 940 మీటర్ల మేర బ్రిడ్జి నిర్మాణం, 2 కిలోమీటర్ల వరకు అప్రోచ్ రోడ్డు పనులు జరగనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అప్రోచ్ రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు కు 3 కిలోమీటర్ల మేర గ్యాప్ ఉందని, ఇక్కడ కూడా రోడ్డు వేసేందుకు 7 కోట్ల రూపాయలతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసే లోపు సంబంధిత రోడ్డు సిద్ధం చేస్తామని అన్నారు. రోడ్డు విస్తరణ, అప్రోచ్ రోడ్డు నిర్మాణం పనులకు అవసరమైన భూమి త్వరగా సేకరించేందుకు స్థానిక రైతులు సహకరించాలని, ప్రజల సహకారం ఉంటే వేగవంతంగా పనులు పూర్తి చేయడానికి సాధ్యం అవుతుందని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, ఓదెల మండల ప్రజల చిరకాల ఆకాంక్ష రూపు నారాయణపేట వద్ద మానేరు నది పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం ప్రారంభించనుందని అన్నారు. 40 గ్రామాల ప్రజలకు ఈ వంతెన చాలా ఉపయోగ పడుతుందని, వరంగల్ వెళ్లేందుకు 20 కిలో మీటర్ల దూరం తగ్గిపోతుందని, అత్యంత ప్రాధాన్యత అంశంగా ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని పరిగణించాలని అన్నారు. ప్రజలకు లాభం జరుగుతుందో ఆలోచించి కలెక్టర్ అద్భుతం గా పని చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఓదెల ప్రాంతం చివరి ఆయకట్టు ప్రాంతమని, సాగు నీరు అందదని అన్నారు. ఇసుక రీచ్ లో నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఇసుక తీసెందుకు అనుమతించవద్దని అన్నారు. రూపు నారాయణపేట రీచ్ తప్ప గతంలో మిగిలిన అన్ని రీచ్ లలో ఇసుక తీశారని, ఇసుక తీసిన చోట పొలాలు ఎండి పోయాయని మా దగ్గర ఎండి పోలేదని అన్నారు. ప్రజలలో చైతన్యం రావాలని, మన ప్రాంతం సాగునీరు త్రాగు నీటికి ఇబ్బందే లేకుండా ఉండాలంటే ఇసుక తీసుకుని వెళ్ళవద్దని అన్నారు. సన్న వడ్లకు వానాకాలంలో 1100 కోట్ల బోనస్ వేస్తే ఒక పెద్దపల్లి నియోజకవర్గానికి మాత్రమే 60 కోట్ల బోనస్ ప్రభుత్వం చెల్లించిందని, యాసంగి లో మరో 31 కోట్ల రూపాయలు త్వరలో జమ అవుతాయని అన్నారు. గతంలో దసరా వరకు వడ్ల పైసలు జమ కాకపోయేవని, నేడు 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప,ఆర్.అండ్.బి ఈ. ఈ .భావ్ సింగ్, తహసిల్దార్ ధీరజ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్పిఆర్డి పోరాటం ఫలితంగా వికలాంగుల సహాయ పరికరాల దరఖాస్తు గడువు పొడిగింపు



షాద్ నగర్ /జూన్ 18(ప్రజా గొంతుక: వికలాంగుల హక్కుల కోసం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డీ) రాష్ట్ర స్థాయి నేతలు చేపట్టిన నిరంతర పోరాటాల ఫలితంగా, రాష్ట్ర ప్రభుత్వం సహాయ పరికరాల దరఖాస్తు గడువును ఈ నెల 27 వరకు పొడిగించింది. ఇటీవల ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గడువు జూన్ 18తో ముగియనున్నదిగా ప్రకటించడంతో, అనేక మంది వికలాంగులు ఇంకా దరఖాస్తు చేయకముందే గడువు ముగియనున్నట్లు తెలుసుకొని ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ఎన్‌పిఆర్‌డీ గౌరవాధ్యక్షురాలు టి. వరమ్మ, రాష్ట్ర అధ్యక్షుడు కె. వెంకట్, ప్రధాన కార్యదర్శి ఎం. అడివయ్య, రాష్ట్ర కోశాధికారి ఆర్. వెంకటేష్ నేతృత్వంలో టీవీసీసీ చైర్మన్ ముత్తినేని వీరయ్య, వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బి. శైలజ లకు వినతిపత్రాలు అందజేయడం, వివిధ జిల్లాల్లో కలెక్టర్లకు వినతులు అందించడం జరిగింది. అంతేకాక, జూన్ 17న హైదరాబాద్‌లో వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం ద్వారా ప్రభుత్వం దృష్టిని ఆకర్షించి, నిబంధనలు సడలించేందుకు కారణమయ్యారు. ఈ విజయంపై రంగారెడ్డి జిల్లాకి చెందిన వికలాంగుల నేతలు భుజంగ రెడ్డి, మాట్లాడుతూ పోరాటమే పరిష్కారానికి దారి తీసింది. ఇది మనందరి సాధన విజయంగా చరిత్రలో నిలిచిపోతుంది. రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం." అని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎన్‌పిఆర్‌డీ రాష్ట్ర కమిటీ గడువు పొడిగింపును సద్వినియోగం చేసుకోవాలని వికలాంగులకు విజ్ఞప్తి చేస్తోంది. త్వరలోనే దరఖాస్తులు పూర్తి చేయాలని సూచిస్తోంది.

# అనుమతులు లేని విత్తనాలు అమ్ముతున్న వ్యక్తుల అరెస్ట్






ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ బెండాలపాడు గ్రామ శివారులో ఐదుగురు వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా విత్తనాలు అమ్ముతున్నారని తెలిసి ఏఈఓ అయినా గడ్డిగోపుల వినయ్ తన సిబ్బందితో అక్కడికి వెళ్లి చూడగా ఐదుగురు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా మిర్చి విత్తనాలను మరియు పత్తి విత్తనాలను అమ్ముతున్నారనే సమాచారంతో వెళ్లి చూడగా వారి దగ్గర ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా సుమారు 1025 మిర్చి విత్తన ప్యాకెట్లు మరియు 105 పత్తి విత్తన ప్యాకెట్లు అమ్ముతునారు. వీటి విలువ సుమారు 12,73,250/- రూపాయలు ఉంటుందని చెప్పినారు. పట్టుబడిన వ్యక్తుల వివరాలు భూ శివ నాయక్ తండ్రి పేరు:కూన కొమ్ముగూడెం గ్రామం, జూలూరుపాడు మండలం. బానోత్ సాయి దుర్గాప్రసాద్ తండ్రి పేరు మంచ్య,రుక్లతండా సుజాతనగర్ మండలం. భూక్యా యోగి నంద తండ్రి పేరు:వీరులాల్,సీతంపేట బంజర,సుజాతనగర్ మండలం. కారం అన్వేష్ తండ్రి పేరు:సత్యనారాయణ,బెండాపాడు గ్రామం,చంద్రుగొండ మండలం. ఎన్నిక వీరభద్రం,తండ్రి పేరు పాపయ్య,బెండాలపాడు గ్రామం,చంద్రుగొండ మండలం. వీరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగింది.

# పాఠశాలకు ఫర్నిచర్ అందజేత...




బచ్చన్నపేట, జూన్ 18, ప్రజా గొంతుక న్యూస్ బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి జడ్పీ పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో విద్యనభ్యసించిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు అదే పాఠశాలకు బుధవారం రూ. 25 వేలు విలువచేసే స్టేజి బెంచిలు, డాయస్ లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు దాతల సహకారం మురువలేనిదన్నారు. పూర్వ విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పోతుల అంజయ్య గౌడ్, వద్దుల అంబాదాస్, మామిడాల దుర్గ ప్రసాద్, చల్ల సంతోష్ రెడ్డి ఉపాధ్యాయులు శైలజ, సత్యనారాయణ, భిక్షపతి, రాజేశ్వరి, ప్రభాకర్, యాకుబ్ రెడ్డి, కృష్ణ పిఈటి ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడు పోతుల రాములు యాదవ్

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో నిరుపేద కుటుంబాలకు, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు, సామాజికవేత్త పోతుల రాముల యాదవ్ మరో కుటుంబానికి అండగా నిలిచారు. ఇటీవల మృతి చెందిన నూనె. పోచమ్మ కుటుంబానికి, కొరిమి రామయ్య కుటుంబానికి ఆర్థిక సాయం ఒక్కొక్క కుటుంబానికి రూపాయలు 5000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను ఆదుకోవడంలోనే అసలైన సంతృప్తి ఉందని రానున్న రోజుల్లో గ్రామంలో నిరుపేద కుటుంబాలకు మరింత సేవా కార్యక్రమాలు చేయడానికి ముందు ఉంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న మా ఇంటికి వచ్చి ఆర్థిక సాయం అందించిన పోతుల రాములు యాదవ్ గారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు రామచంద్ర . బుడిగే. వస్పరి. నరసింహులు. శ్రీపతి అనిల్ కుమార్. కోక్కల కొండ. లింగయ్య. నీల పాపయ్య. కోక్కల కొండ. సిద్దయ్య. బోయిని నరసయ్య. గుండాని. సిద్ధులు. మామిడి ఐలయ్య. గద్ద సత్యనారాయణ. కొప్పు నర్సింలు. నూనె మల్లయ్య. నూనె ఎల్లయ్య మన రాసి నరసయ్య. నూనె కిష్టమ్మ నూనె ఎల్లమ్మ పోచయ్య పెద్దమనిషి మల్లయ్య. పేర్ల సాయిలు. మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జననేత కోలుకోవాలి...

ఎమ్మెల్యే కోలుకోవాలని సమ్మక్క, సారక్కలకు ప్రత్యేక మొక్కులు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ప్రజా నాయకుడు ఆపద బంధువుడు జనగామ అభివృద్ధి ప్రదాత జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని,సమ్మక్క సారక్క అమ్మవార్ల ఆశీర్వాదం ఉండాలి అని మేడారంలో బచ్చన్నపేట మండల ఎంపీటీసీల పోరం మండల మాజీ అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్ కొబ్బరికాయలు కొట్టి, మొక్కులు చెల్లించారు. అమ్మవారిని దర్శించుకుని, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకొని ప్రజల్లోకి రావాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి ,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం నిరుపేదల ఇంటికలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న అన్నారు. జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలం, కట్కూర్ గ్రామంలో పలువురి ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేసి ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఘనంగా నూకల బాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** ప్రజా నాయకుడు, జననేత, బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి శాలువలతో సన్మానించి పుష్పగుచ్చం అందించి టపాసులు పేల్చి అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా కొమురవెల్లి మల్లన్న ను దర్శించుకుని ప్రత్యేక మొక్కులు చెల్లించారు. అనంతరం నాయకులతో కలిసి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తల నాయకుల అభిమానం గొప్పదని, వారితో ఎప్పటికీ ఇలాగే జన్మదిన వేడుకలు జరుపుకుంటానని ఎప్పటికీ అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందే విధంగా కృషి చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో మండలంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి, విజయ పథకాన్ని ఎగరేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి సి సి మెంబర్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగాం జిల్లా కార్యదర్శి చిర్రా హనుమంత రెడ్డి, బచ్చన్నపేట మండల ఉపాధ్యక్షులు మట్టి బాలరాజు ,మండల యూత్ ప్రెసిడెంట్ ఎద్దు హరీష్, మాజీ ఎంపీటీసీ నీలా రమేష్, మండల కోశాధికారి ఉపేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నల్ల మహేందర్, మ్యాకల రమేష్, కొండ స్వామి ప్రచార కార్యదర్శి రంగు అశోక్, చెవుల రాజేష్, అఖిల్ మాల,వద్ధి ఎల్లయ్య చింతల కర్ణాకర్, గంగారబోయిన ఐలయ్య,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.










